http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 7 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# దర్జాగా దందా!

## అనుమతులు సున్నా...!!

- అమ్మకాల జాతర... నిబంధనలు పాతర....
- కొనుగోలుదారులకు బురిడీ..
- ప్రభుత్వ ఆదాయానికి గండి..!
- కొనుగోలుదారులను దగా చేస్తున్న రియాల్టర్ లు, మధ్య దళారులు.
- అక్రమ వెంచర్ లో నిబంధనలు ఉష్ కాకీ.
- నిబంధనలు ఏం చెబుతున్నాయి.

అగ్నిధార స్పెషల్ రిపోర్ట్

చేగొండ రవి కుమార్ యాదవ్.
అగ్నిధారన్యూస్ ( పెద్దపల్లిజిల్లా )

పెద్దపల్లి జిల్లాలో అడ్డు అదుపు లేకుండా పూటకో వెంచర్ పుట్టుకొస్తుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లే అవుట్లతో చెలరేగిపోతున్నారు. అనుమతులు లేకుండానే వ్యవసాయ భూములను వెంచర్లగా మార్చి యధేచ్చగా విక్రయాలు సాగిస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలో గత ఐదు సంవత్సరాలలో జిల్లా వ్యాప్తంగా పట్టణ ప్రాంతాలు మినహాయిస్తే. డిటిసిపి అనుమతులు పొందిన మొత్తం వెంచర్లు 20 లోపే ఉన్నాయి. వెంచర్ లో ఎర్ర మట్టి మొరం తో స్వల్పంగా రోడ్లు వేసి, మధ్య దళారులను రంగంలోకి దింపి కొనుగోలుదారులను ఆకర్షించేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొత్త తరహా మోసాలకు తెరలేపుతున్నారు. మాది పాత వెంచర్ అంటూ కొనుగోలుదారులకు అంటగడుతూ దగా చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా గత కొద్దికాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయింది. అయినప్పటికీ, కొంతమంది అక్రమార్కులు అక్రమ వెంచర్ ను ఏర్పాటు చేస్తున్నారు. కేవలం నాలా కన్వర్షన్ అనుమతులు తీసుకొని అన్ని అనుమతులు ఉన్నాయని కొలుగోలుదారులను బురిడీ కొట్టిస్తున్నారు. వ్యవసాయ భూమిని కొనుగులు చేసి, ప్లాట్లుగా మార్చి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాడు. మరికొందరైతే నాలా కన్వర్షన్ కూడా చేయకుండానే వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మారుస్తున్నారు. ప్లాట్లుగా విక్రయిస్తున్నారు. గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోవడం లేదు. రియల్ ఎస్టేట్ చేయాలంటే డిటిసిపి అనుమతులు తప్పని సరిగా ఉండాలి. కానీ జిల్లాలో డిటిసిపి అనుమతులు పొందిన వెంచర్లు కానరావడం లేదు. ఎలాంటి అనుమతులు లేని వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారులు ఇండ్లు కట్టుకోవాలన్నా, బ్యాంక్ రుణాలు, ఇతర వసతులు కావాలన్నా అనుమతి పత్రాలు తప్ప కుండా జతచేయాల్సి ఉంటుంది. ఇక్కడ అవేమీ కనిపించవు. అంత మోసం.. దగా.. రియాల్టర్, మధ్య దళారులు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్న చందంగా ఉంది. కొనుగోలుదారులకు భవిష్యత్తులో ఎన్ని ఇబ్బందులు ఎదురైతే మాకేంటీ...? ప్లాట్లు అమ్ముడు పోవాలి.. మా లాభం మాకు వస్తే చాలు.. అంటూ చేతులు దులుపుకుంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం అంటేనే మోసం.. దగా అన్న చందంగా తయారయింది. అక్రమ వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి రియల్ మోసం తప్పడం లేదు. అది అక్రమ లేఅవుట్ అని రియాల్టర్, మధ్య దళారులకు తెలుసు. కానీ కొనుగోలుదారులకు తెలియదు. పై పై మెరుగులు అద్ది మాది అనుమతితో కూడిన వెంచర్ అంటూ కొనుగోలుదారులను నిండా మునిగేలా చేస్తున్నారు.

### అనుమతులు లేకుండానే...

నాలా (నాన్ అగ్రికల్చరల్ లాండ్స్ అసెస్‌మెంట్ యాక్ట్) చట్టం-2006 ప్రకారం నాలా చట్టాన్ని అనుసరించి వ్యవసాయ భూములను వ్యవసాయేతర పనులకు ఉపయోగిస్తే ఏక మొత్తంలో ఒకేసారి కన్వర్షన్ చార్జీల ను భూమి విలువపై 3 శాతం ప్రభుత్వానికి చెల్లిం చాల్సి ఉంటుంది. కన్వర్షన్ అనంతరం భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయించాలంటే డీటీసీపీ(డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్) అనుమతి తప్పనిసరి. ఎకరం (40 గుంటలు) స్థలంలో డీటీసీపీ అనుమతికి వెళ్తే 12 శాతం ఓపెన్ స్థలం (9 శాతం గ్రీనరీ, 1 శాతం వాటర్ ట్యాంక్, సెప్టిక్ ట్యాంకులు, 1 శాతం వాణిజ్య అవసరాలు, 1 శాతం హెల్త్ సెంటర్, పాఠశాల) కోసం స్థలం కేటాయించాల్సి ఉంటుంది. నిర్దేశించిన వెడల్పుతో రోడ్లకు స్థలం పోగా ఎకరానికి 24 గుంటలు మాత్ర మే ప్లాట్ల స్థలం మిగులుతుంది. అంతర్గత రోడ్లు 30 ఫీట్ల వెడల్పు, మేయిన్ రోడ్లు, అప్రోచ్ రోడ్లు కనీసం 40 ఫీట్ల వెడల్పుతో ఉండాలనే నిబంధనలు ఉన్నాయి. డీటీసీపీ అనుమతి కోసం బెటర్మెంట్, డెవలప్ మెంట్ చార్జీల పేరిట భూమి విలువకు అనుగుణంగా ప్రభుత్వానికి ఫీజులు చెల్లించాలి. రెండున్నర ఎకరాల వరకు జిల్లా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ నుంచి లేఅవుట్ అనుమతి పొందాల్సి ఉంటుంది.

### వసతులు ఉస్ కాకీ...

డీటీసీపీ లే అవుట్ వెంచర్‌లలో అన్ని రకాల వసతు లైన 33 ఫీట్ల రోడ్డు, బీటీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రహరీ, వాటర్ పైప్‌లైన్, సంప్, ఎలక్ట్రిసిటీ, వీధి లైట్లు, ఓపెన్ జిమ్, వాలీబాల్, షటీల్ కోర్టులు, పార్కు, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, రోడ్డుకు ఇరువైపుల చెట్లు, స్పాట్ రిజిస్ట్రేషన్ వంటి సౌకర్యాలు వెంచర్లలో కల్పించాలి. ఇలాంటి సౌకర్యాలు వెంచర్‌లలో ఉంటేనే ప్లాట్లు విక్రయించాలి. ఎక్కడ పై నిబంధనలు అమలు కావడం లేదు. 20 ఫిట్లు రోడ్లు వేసి, ఫేక్ పత్రాలు చూపుతూ ప్లాట్లను అమాయకులకు అంట గడుతూ రియల్టర్లు మోసాలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు.



http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 7 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# గంగమ్మ ఒడికి గణనాథుడు

ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం

ఘనంగా ముగిసిన ఖైరతాబాద్ గణపతి నిమజ్జన కార్యక్రమం

హుస్సేన్ సాగర్‌లో లంబోదరుడికి భక్తుల ఘన వీడ్కోలు

భారీ క్రేన్ సహాయంతో విగ్రహ నిమజ్జనం

భక్తజన సంద్రంగా మారిన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు

గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగిన వీధులు



2



## మోదీ గొప్పే.. కానీ పనులే నచ్చడం లేదు

- " నేనెప్పుడూ మోదీతో స్నేహంగా ఉంటా
- మోదీ గొప్ప ప్రధానమంత్రి. కానీ, ఈ సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు
- భారత్‌తో మాకు ప్రత్యేక బంధం ఉంది.. ఆందోళన ఏమీ లేదు
- రెండు దేశాలు కొన్ని సందర్భాల్లో మాత్రమే విభేదించాయి"

# కుటుంబ బంధంలో దళపతి?

- తన రక్తం పంచుకుని పుట్టిన వాళ్లే తనకు రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయత స్థితిలోకి కేసీఆర్ వెళ్లారనే అనుకోవాలి.
- ఎందుకంటే కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేసినంత మాత్రాన కవిత చేసిన ఆరోపణలు పార్టీని బాగా డ్యామేజీ చేశాయి
- ఒకప్పుడు చాణక్యుడిగా, వ్యూహాలను రచించడంలో దిట్టగా పేరు తెచ్చుకున్న కేసీఆర్ కనీసం తన కుటుంబ సభ్యులను కంట్రోల్ చేసుకోలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి
- ఒకవైపు అనారోగ్యం, మరొకవైపు కుటుంబ పరంగా పార్టీలో తలెత్తిన విభేదాలు కేసీఆర్‌ను మరింత కుంగదీస్తున్నాయనే అనుకోవాలి

హైదరాబాద్

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ బంధంలో చిక్కుకున్నట్లే కనిపిస్తుంది. తన రక్తం పంచుకుని పుట్టిన వాళ్లే తనకు రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయత స్థితిలోకి కేసీఆర్ వెళ్లారనే అనుకోవాలి. ఎందుకంటే కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేసినంత మాత్రాన కవిత చేసిన ఆరోపణలు పార్టీని బాగా డ్యామేజీ చేశాయి. ఒకప్పుడు చాణక్యుడిగా, వ్యూహాలను రచించడంలో దిట్టగా పేరు తెచ్చుకున్న కేసీఆర్ కనీసం తన కుటుంబ సభ్యులను కంట్రోల్ చేసుకోలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. - మిగతా3లో





# ట్యాంక్‌బండ్‌కు సీఎం రేవంత్

- గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన
- సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించారు
- రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు
- ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు.

హైదరాబాద్

నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాల వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి - మిగతా3లో



## భూటాన్‌లో ఆదానీ పెట్టుబడి

- 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు కీలకమైన ఒప్పందం
- ఈ రెండు కంపెనీలు సుమారు రూ. 6 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి.
- భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్గే, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సమక్షంలో ఒప్పంద సంతకాలు



# ట్రంప్ వ్యాఖ్యలను అభినందిస్తున్నా

- సుంకాల వివాదాల నడుమ : ట్రంప్ కామెంట్స్‌పై ప్రధాని మోదీ
- "ఇరు దేశాల సంబంధాలపై అధ్యక్షుడు ట్రంప్ భావాలు, సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నా
- భారత్, అమెరికా మంచి భవిష్యత్తు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి
- దీనికి కొన్ని గంటల ముందు భారత్‌తో సంబంధాలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.
- ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోదీ హాజరైన సంగతి తెలిసిందే.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం



- అభివృద్ధి, సంక్షేమాన్ని జోడేద్దుల వలె ముందుకు తీసుకువెళుతున్నాం
- రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు ఎవరిది, ఏ స్థాయిలో ఉందో చూసి వెంటనే లబ్ధిదారుని ఖాతాలో ప్రతి సోమవారం డబ్బులు జమచేస్తున్నాం
- రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి - మిగతా3లో



## హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టు

- 30 వేల కోట్లు విలువైన డ్రగ్స్ స్వాధీనం
- విదేశాలను సరఫరా చేస్తున్నట్లు మహారాష్ట్ర పోలీసులు గుర్తింపు
- మేడ్చల్ కేంద్రంగా డ్రగ్స్ తయారుచేస్తున్న 13 మంది ముఠాను పోలీసులు అరెస్ట్
- 32 వేల లీటర్ల రా మెటీరియల్‌ను మహారాష్ట్ర పోలీసులు స్వాధీనం

# ముందుకు పోయేది ఏట్లా!

- ఎర్రవెల్లిలో కేసీఆర్ చర్చలు.. హాజరైన పార్టీ ప్రతినిధులు
- కవిత చేసిన ఆరోపణలపై ప్రధానంగా చర్చించినట్లుగా తెలుస్తోంది
- కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ రిపోర్టు పై సీబీఐ విచారణ జరగనుంది
- సీబీఐ డైరక్టర్ స్వయంగా హైదరాబాద్ రావడంతో సీరియస్ గా విచారణ జరుగుతుందని అనుకుంటున్నారు.
- ఇటీవల అసెంబ్లీలో చోటుచేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.



హైదరాబాద్

భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో శనివారం ఉదయం పార్టీ కీలక నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు (కేటీఆర్), మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు, మాజీ మంత్రి టి. హరీశ్ రావు పాల్గొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామాలు, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో కేటీఆర్ ఉదయం నుంచి ఉండగా, లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు వరుసగా కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు కాస్త ఆలస్యంగా - మిగతా3లో

# గంగమ్మ ఒడికి గణనాథుడు



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరానికే తలమానికమైన ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. లక్షలాది మంది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన జయజయధ్వానాల నడుమ హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో నవరాత్రుల పాటు అశేష భక్తజన పూజలందుకున్న గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శనివారం ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ నుంచి కదిలిన గణనాథుడి శోభాయాత్ర, మధ్యాహ్నం 12 గంటల సమయానికి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. ఈ యాత్ర కోసం విజయవాడ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన భారీ వాహనాన్ని వినియోగించారు. దారి పొడవునా చిన్నాపెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి నీరాజనాలు పలికారు. మహాగణపతిని కడసారి చూసేందుకు జనం పోటెత్తడంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ పరిసరాలు పూర్తిగా కిక్కిరిసిపోయాయి. అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు విగ్రహాన్ని చేర్చారు. అక్కడ ఖైరతాబాద్ ఉత్సవ సమితి సభ్యులు స్వామివారికి తుది పూజలు నిర్వహించారు. పూజల అనంతరం, భారీ క్రేన్ సాయంతో లంబోదరుణ్ణి నెమ్మదిగా హుస్సేన్ సాగర్‌లోకి నిమజ్జనం చేశారు. దీంతో ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జన పర్వం ప్రశాంతంగా ముగిసింది. శోభాయాత్ర ఉదయం 6:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, శుక్రవారం రాత్రి భక్తుల భారీ రద్దీ కారణంగా వెల్డింగ్ పనులు ఆలస్యమవడంతో గంట విళంబంగా 7:44 గంటలకు బయలుదేరింది. "గణపతి బప్పా మోరియా" నినాదాలు, డప్పు చప్పుళ్లు, సాంప్రదాయ నృత్యాలతో శోభాయాత్ర ఉత్సాహకర వాతావరణంలో సాగింది. రోడ్ల వెంట, ఇళ్ల పైకప్పులపై భక్తులు ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ సంబరాలు చేసుకున్నారు. అయితే అనుకున్న సమయానికే నిమజ్జనం పూర్తి చేసేందుకు వేగంగా యాత్రను కొనసాగించారు. శోభాయాత్ర 2.5 కిలోమీటర్ల దూరంలో హుస్సేన్ సాగర్‌లోని నిమజ్జన పాయింట్‌కు మధ్యాహ్నం 1 గంటలకు చేరుకుంది. ఒకటిన్నరకల్లా నిమజ్జనంపూర్తి అయింది. ఈ ఏడాది ఖైరతాబాద్ గణేశ విగ్రహం సహజ మట్టి, సేంద్రీయ రంగులు, గడ్డి ఊకతో రూపొందించారు. ట్యాంక్ బండ్ పై మొత్తం 134 స్టాటిక్ క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు నిమజ్జన ప్రక్రియ కోసం ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్‌లో సుమారు 50,000 విగ్రహాలు నిమజ్జనం కానున్నాయి, ఈ ప్రక్రియ 40 గంటలపాటు కొనసాగుతుందని అధికారులు అంచనా వేశారు. హుస్సేన్ సాగర్‌తో పాటు 20 ప్రధాన సరస్సులు, 72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం జరిగేలా ఉఊఓఅ ఏర్పాట్లు చేసింది, దీనివల్ల సహజ జలవనరులపై ఒత్తిడి తగ్గింది. ఖైరతాబాద్ బడా గణేశుని నిమజ్జన శోభాయాత్ర హైదరాబాద్‌లో భక్తి, సాంస్కృతిక సంబరాలకు ప్రతీకగా నిలిచింది. లక్షలాది భక్తులు, భారీ భద్రత, పర్యావరణ హిత ఏర్పాట్లతో ఈ ఉత్సవం దేశవ్యాప్తంగా ఆదర్శనీయంగా మారింది. ఈ శోభాయాత్ర హైదరాబాద్ యొక్క సామాజిక, సాంస్కృతిక ఐక్యతను ప్రతిబింబిస్తూ, భక్తులకు మరపురాని అనుభవాన్ని అందించింది.

**శోభాయామానం..శోభాయాత్ర**

హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ గణేష్ మండపంలో ఈ ఏడాది 69 అడుగుల ఎత్తున్న బడా గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేసే శోభాయాత్ర ఘనంగా సాగుతోంది. గణేష్ చతుర్థి ఉత్సవాలు ఆగస్టు 27న ప్రారంభమైన నేపథ్యంలో, 11 రోజుల పాటు జరిగిన పూజల అనంతరం సెప్టెంబర్ 6న నిమజ్జనం జరుగుతోంది. ఈ శోభాయాత్రలో లక్షలాది మంది భక్తులు పాల్గొంటున్నారు, భక్తి భావంతో 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు.ఖైరతాబాద్ బడా గణేష్ మండపం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర... ఓల్డ్ పీఎస్ సైఫాబాద్, ఇక్బాల్ మినార్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, అంబేద్కర్ విగ్రహం మీదుగా ట్యాంక్‌బండ్ వరకు సాగుతుంది. అక్కడి నుంచి నెక్లెస్ రోడ్, పీవీ మార్గ్ మీదుగా హుస్సేన్ సాగర్ సరస్సులో విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు. భారీ క్రేన్లు, ట్రాలీల సాయంతో విగ్రహాన్ని తరలిస్తున్నారు. ఈ ఏడాది గణేష్ విగ్రహం 'శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి'గా రూపుదిద్దుకున్నది.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ , పోలీసు శాఖలు ఈ ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేశాయి. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు, జాయింట్ కంట్రోల్ సెంటర్లతో భద్రతా చర్యలు చేపట్టారు. భారీగా పోలీసు బలగాలను మోహరించారు. వర్షాల కారణంగా విద్యుత్ భద్రత, బారికేడింగ్, వాలంటీర్ల నియామకం వంటి జాగ్రత్తలు తీసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారు.హైదరాబాద్‌లో మొదలైన ఖైరతాబాద్ వినాయకుడు శోభాయాత్ర... కన్నుల పండుగగా సాగుతున్న గణనాథుడు ఊరేగింపు... మహా అద్భుతం శోభాయాత్రకు సంబంధించి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉన్నాయి. హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఇటీవల ఖైరతాబాద్ గణేష్ మండపాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ వంటి ప్రాంతాల్లో క్రేన్లు, బారికేడ్లు సిద్ధం చేశారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు ఈ శోభాయాత్రను శాంతియుతంగా నిర్వహించాలని పోలీసులు సూచనలు జారీ చేశారు.ఖైరతాబాద్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర దేశవ్యాప్తంగా ఫేమస్. 71 ఏళ్ల చరిత్ర కలిగిన ఖైరతాబాద్ వినాయకుడ్ని లక్షల మంది భక్తులు బడా గణపతిని దర్శించుకున్నారు. బడా గణేశుడిని నిమజ్జనం కోసం విజయవాడ నుండి భారీ టస్కర్ ను తీసుకు వచ్చారు. బడా గణేషుడి నిమజ్జన శోభాయాత్ర కోసం నగరవాసులతో పాటుగా.. రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు పాల్గొంటున్నారు. అన్ని చోట్లా లడ్డూల వేలం వేయడం సంప్రదాయం. అయితే ఖైరతాబాద్ గణేషుడి లడ్డూను మాత్రం నిర్వాహకులు వేలం వేయరు. నిమజ్జనానికి తరలించే ముందే.. భక్తులకు పంపిణీ చేశారు.

# మోదీ గొప్పే.. కానీ పనులే నచ్చడం లేదు



భారత్‌తో సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను కోల్పోయామని వ్యాఖ్యానించిన ఆయన.. తాజాగా నాలుక మడతేసేశారు. నిజంగా అలాంటిదేమీ జరగలేదని భావిస్తున్నాను అంటూ ట్రంప్ గత వ్యాఖ్యలను తిరస్కరించారు. స్థానిక కాలమానం ప్రకారం.. శుక్రవారం రక్షణశాఖ పేరును యుద్ధశాఖగా మారస్తూ అధికారిక ఉత్తర్వులపై ఆయన సంతకాలు చేశారు. ఆ సమయంలో ఆయన మాట్లాడుతూ.. " నేనెప్పుడూ మోదీతో స్నేహంగా ఉంటా. మోదీ గొప్ప ప్రధానమంత్రి. కానీ, ఈ సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు. భారత్‌తో మాకు ప్రత్యేక బంధం ఉంది.. ఆందోళన ఏమీ లేదు. రెండు దేశాలు కొన్ని సందర్భాల్లో మాత్రమే విభేదించాయి" అని ట్రంప్ అన్నారు.

భారత్ రష్యా నుండి భారీగా చమురు కొనుగోలు చేస్తుండటం నన్ను నిరాశపరిచింది. నేను వారికి ఇది తెలియజేశాను అని అన్నారు. ఈ క్రమంలోనే అమెరికా భారత్‌పై 50 శాతం టారిఫ్ విధించినట్లు ట్రంప్ తెలిపారు. అయినా కూడా ప్రధాని మోదీతో తన సంబంధాలు మంచి స్థాయిలో ఉన్నాయన్నారు. ఇదిలా ఉంటే.. చైనా టియాంజిన్‌లో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (%ూజూ%) సమావేశంలో భారత్, రష్యా, చైనా అధినేతలు కలిసికట్టుగా కనిపించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో "భారత్, రష్యాలను చైనాకు కోల్పోయాం" అని వ్యాఖ్యానించారు. ఆ వెంటనే ట్రంప్ సీనియర్ కౌన్సిలర్ పీటర్ నవారో భారత్‌పై విమర్శలు చేశారు. రష్యా చమురు కొనుగోలుతో లాభాలు పొందుతున్నదని, భారత టారిఫ్‌లు అమెరికన్ ఉద్యోగాలను కోల్పోయేలా చేస్తున్నాయని ఆరోపించారు. ఇంకోవైపు.. అమెరికా వైట్‌హౌస్ ఆర్థిక సలహాదారు కెవిన్ హాసెట్ కూడా భారత్ రష్యా చమురు కొనుగోలుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇది ప్రజాస్వామ్య సంబంధిత అంశమని భావిస్తున్నాం. త్వరలో సానుకూల పరిణామాలు కనిపిస్తాయని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. అయితే.. తాజాగా తన వ్యాఖ్యలను ట్రంపే తోసిపుచ్చడం గమనార్హం. ఇదిలా ఉంటే.. భారత ప్రభుత్వం ట్రంప్ వ్యాఖ్యలపై నేరుగా స్పందించడం లేదు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలోనూ వెనకడుగు వేయడం లేదు. అదే సమయంలో అమెరికాతో వాణిజ్య అంశాలపై భారత్ చర్చలు కొనసాగిస్తోందని స్పష్టం చేసింది. భారత్-రష్యా సంబంధాలను మూడో దేశం దృష్టికోణంలో చూడకూడదని భారత ప్రభుత్వం అంటోంది.

**ఆ యుద్ధం ఆపడం ఈజీ అనుకున్నా కానీ.. ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు**

'అధికారంలోకి వస్తే ఒక్క రోజులోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేస్తా' - అధ్యక్ష ఎన్నికల సమయంలో డొనాల్డ్ ట్రంప్ పదే పదే చెప్పిన మాట ఇది. అయితే, ఆ హామీని తాను నెరవేర్చలేకపోతున్నానని ట్రంప్ తాజాగా అంగీకరించారు. ఆ యుద్ధం ఆపడం చాలా ఈజీ అనుకున్నానని, కానీ, తన హయాంలో చూసిన అత్యంత క్లిష్టమైన ఘర్షణ ఇదేనని వ్యాఖ్యానించారు. అమెరికా కాంగ్రెస్ సభ్యులకు ట్రంప్ వైట్‌హౌస్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఏడు సుదీర్ఘ యుద్ధాలను తాను ఆపానని మరోసారి చాటింపు వేసుకున్నారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని మాత్రం ఆపలేకపోయానని తెలిపారు. "గత ఏడు నెలల కాలంలో నేను చేసినంతగా ఎవరూ చేయలేదు. ఏడు యుద్ధాలను ఆపా. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఓ ఘర్షణ ముగియడం అసాధ్యమని అంతా అనుకున్నారు. కానీ, నేను వెళ్లి రెండు గంటల్లో దాన్ని ముగించా. 35-37 ఏళ్లుగా జరుగుతున్న యుద్ధాలను కూడా ఆపా. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో నాకు ఉన్న స్నేహబంధం కారణంగా మాస్కో-కీవ్ యుద్ధాన్ని ముగించడం చాలా సులువైన పని అని భావించా. కానీ, అది అంత ఈజీ కాదు. ఈ రెండు దేశాల మధ్య ఘర్షణను ఆపడం అత్యంత కష్టతరంగా మారింది" అని ట్రంప్ వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కోసం ట్రంప్ గత కొంతకాలంగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇటీవల అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ భేటీ అయ్యారు. ఆ చర్చలు ఫలప్రదమైనట్లు ట్రంప్ చెబుతున్నప్పటికీ.. కాల్పుల విరమణకు అధికారిక ఒప్పందం మాత్రం జరగట్లేదు.

# సరిహద్దు వెంబడి వారి చొరబాటు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి

**ఇంటర్నెట్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్‌లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు.

భారత్ 'ఆపరేషన్ సిందూర్ 'తో పాక్, పీఓకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.



## భూటాన్‌లో ఆదానీ పెట్టుబడి



**న్యూఢిల్లీ :** అదానీ పవర్, యుటిలిటీ డ్రక్ గ్రీన్ పవర్ కంపెనీలు కలిసి సంయుక్తంగా భూటాన్‌లో 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు శనివారం కీలకమైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ రెండు కంపెనీలు సుమారు రూ. 6 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం అదానీ పవర్, డ్రక్ గ్రీన్ పవర్ కార్ప్ లిమిటెడ్ ఃూూ (బిల్డ్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) మోడల్‌లో వాంగ్చు నదిలో గరిష్ట స్థాయి జలవిద్యుత్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాయి. ఈమేరకు భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్గే, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సమక్షంలో ఒప్పంద సంతకాలు జరిగాయని అదానీ కంపెనీ కీలక ప్రకటన చేసింది. వాంగ్చు ప్రాజెక్టులో విద్యుత్ ప్లాంట్, సంబంధిత మౌలిక సదుపాయాల ఏర్పాటుకు దాదాపు రూ.6,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు. ప్రాజెక్టు నివేదిక ఇప్పటికే పూర్తవడంతో, 2026 ప్రథమార్థం నాటికి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. భూమి పూజ చేసిన ఐదు సంవత్సరాలలోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు."వాంగ్చు జలవిద్యుత్ ప్రాజెక్ట్ భూటాన్ గరిష్ట శీతాకాల డిమాండ్‌ను చాలావరకు తీరుస్తుంది, ఆ సమయంలో జల విద్యుత్ ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. వేసవి నెలల్లో, ఇది భారతదేశానికి విద్యుత్‌ను ఎగుమతి చేస్తుంది" అని అదానీ పవర్ అఇూ ూః ఖ్యాలియా అన్నారు. భూటాన్‌లో 5,000 మెగావాట్ల జలవిద్యుత్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి అదానీ గ్రూప్, డిజిపిసి మధ్య మే 2025లో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం చేపట్టనున్న మొదటి జలవిద్యుత్ ప్రాజెక్టు ఇది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భవిష్యత్ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూప్, ఆఉఖఅ మరిన్ని చర్చలు జరపనున్నారు. అదానీ పవర్ భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిదారు.ఆఉఖఅ భూటాన్ ఏకైక ఉత్పాదక సంస్థ, ప్రస్తుత ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో 2,500 ఓచి కంటే కొంచెం ఎక్కువగా ఉంది. 2040 నాటికి 25,000 ఓచి ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే భూటాన్ ఆకాంక్షలతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. భూటాన్ రాయల్ గవర్నమెంట్, వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ ఉ ఇన్వెస్ట్‌మెంట్స్ కంపెనీ వాటాదారులు. భూటాన్ జల విద్యుత్ వనరులను అభివృద్ధి చేయడంలో ప్రధాన పాత్ర పోషించడానికి 2008లో స్థాపించబడిన ఇది ఇటీవల జల విద్యుత్తును దాటి సౌర వనరులను కూడా ఉపయోగించుకునే దిశగా విస్తరించింది.

## ట్రంప్ వ్యాఖ్యలను అభినందిస్తున్నా

**న్యూఢిల్లీ :** భారత్‌పై సుంకాలు విధించిన కొన్ని రోజుల్లోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారినట్లు కనిపిస్తోంది. భారతదేశంపై సుంకాలు విధించిన తర్వాత, ఆయన ప్రధాని మోదీని తన మంచి స్నేహితుడు అని పిలుస్తున్నారు. మరోవైపు, ఆయనను ప్రశంసించే ఏ అవకాశాన్ని కూడా ఆయన వదులుకోవడం లేదు. ఇంతలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు ట్రంప్ ప్రశంసలకు ప్రతిస్పందించారు. భారత్-అమెరికా సంబంధాలపై ట్రంప్ చేసిన సానుకూల ప్రకటనలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ట్రంప్ భావాలను తాను ఎంతో గౌరవిస్తానని, ఆయనకు పూర్తిగా మద్దతు ఇస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు.అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావాలను, మా సంబంధాలపై ఆయన సానుకూల అంచనాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నా మని, పూర్తిగా మద్దతు ఇస్తున్నామని ఆయన అన్నారు. భారతదేశం-అమెరికా చాలా సానుకూల, దార్శనికత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర, ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదకగా పేర్కొన్నారు. వైట్ హౌస్ లోని తన ఓవల్ కార్యాలయంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, "నేను ఎల్లప్పుడూ భారత ప్రధాని నరేంద్ర మోదీకి స్నేహితుడిగానే ఉంటాను. ఆయన అద్భుతమైన గొప్ప ప్రధానమంత్రి, కానీ ప్రస్తుతం ఆయన చేస్తున్న పని నాకు నచ్చడం లేదు, కానీ భారతదేశం-అమెరికా మధ్య ప్రత్యేక సంబంధం ఉంది, ఆందోళన చెందడానికి ఏమీ లేదు. కొన్నిసార్లు అలాంటి క్షణాలు వస్తాయి." అని అన్నారు.అంతకుముందు, ట్రంప్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో భారత్-రష్యాను అత్యంత చీకటి చైనా చేతిలోకి వెళ్లిపోయామని అన్నారు. వారి భవిష్యత్తు దీర్ఘంగా, సంపన్నంగా ఉండాలని కోరుకుంటున్నాను. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా నాయకుడు జి జిన్‌పింగ్‌లతో ప్రధాని మోదీ ఉన్న పాత ఫోటోను కూడా ట్రంప్ పోస్ట్ చేశారు.జరిగిన ూఅూ శిఖరాగ్ర సమావేశం నుండి ట్రంప్ వైఖరి మారడం ప్రారంభమైంది. కొన్నిసార్లు భారతదేశాన్ని కోల్పోయినందుకు ఆయన ప్రశ్చాత్తాపడుతున్నట్లు సమాచారం. అదే సమయంలో, అతను సాధారణ సంభాషణలలో బెదిరింపులకు గురవుతున్నట్లు కనిపిస్తుంది. మొత్తంమీద, అమెరికా సుంకంపై భారతదేశం ఎటువంటి స్పందన తెలియజేయలేదు. దీంతో పాటు, రష్యా నుండి చమురు కొనుగోళ్లు కూడా కొనసాగుతున్నాయి. ట్రంప్ ఇప్పుడు భారతదేశాన్ని కోల్పోతామని భయపడటానికి ఇదే కారణం..!

**వాళ్లిద్దరూ మంచి మిత్రులే**

భారత్-అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధాలు బలంగా ఉన్నాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ, ఇరువురు అగ్రనేతల స్నేహబంధంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఒక వార్తా సంస్థతో మాట్లాడుతూ జైశంకర్ ఈ విషయంపై స్పందించారు. "అమెరికాతో మన భాగస్వామ్యానికి ప్రధాని మోదీ ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధానికి ఎప్పుడూ మంచి వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయి" అని ఆయన తెలిపారు. అమెరికాతో చర్చలు నిరంతరం కొనసాగుతాయని, ప్రస్తుతానికి ఇంతకంటే ఎక్కువ చెప్పలేనని జైశంకర్ పేర్కొన్నారు.ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీని 'తన మిత్రుడు', 'గొప్ప ప్రధాని' అని ప్రశంసించారు. దీనికి ప్రధాని మోదీ కూడా సానుకూలంగా స్పందించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో పాటు ఇతర అంశాలను చూపుతూ, అమెరికా ఇటీవల భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. అమెరికా చర్యను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇది "అన్యాయమైనది, అహేతుకమైనది" అని వ్యాఖ్యానించింది.

## రెండు టెర్రర్ గ్రూపులకు మా దేశం నుంచే నిధులు

కెనడా దేశాన్ని వేదికగా చేసుకుని ఖలిస్థానీ ఉగ్రవాదులు భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు మన దేశం అనేక సందర్భాల్లో ఆరోపించింది. ఆ ఆరోపణలను కెనడా పలు సందర్భాల్లో తోసిపుచ్చింది. ఈ క్రమంలోనే కెనడా ప్రభుత్వం 'టెర్రర్ ఫైనాన్సింగ్' పై తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. రెండు ఖలిస్థానీ ఉగ్ర సంస్థలకు తమ దేశం నుంచే నిధులు అందాయని ఆ నివేదికలో తెలిపింది. ఆ రెండు ఉగ్ర గ్రూపులు 'బబ్బర్ ఖాల్సా ఇంటర్నేషనల్', 'ఇంటర్నేషనల్ సిఖ్ యూత్ ఫెడరేషన్' గా పేర్కొంది. '2025 అసెస్‌మెంట్ ఆఫ్ మనీలాండరింగ్ అండ్ టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ రిస్క్ ఇన్ కెనడా' పేరిట అక్కడి ప్రభుత్వం ఈ నివేదికను రూపొందించింది. 'రాజకీయ ప్రేరేపిత హింసాత్మక తీవ్రవాదం కేటగిరీలో ఉన్న హమాస్, హెజ్‌బొల్లా, ఖలిస్థానీ వంటి ఉగ్ర సంస్థలకు కెనడా నుంచే నిధులు సమకూరుతున్నట్లు అధికారులు గుర్తించారు. భారత్‌లోని పంజాబ్‌లో స్వతంత్ర దేశస్థాపన కోసం హింసాత్మక మార్గాలకు మద్దతు ఇచ్చే ఖలిస్థానీ ఉగ్రమూకలు కెనడా సహా అనేక దేశాల్లో నిధులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. వీటికి గతంలో కెనడాలో విస్తృతమైన నిధుల సేకరణ నెట్‌వర్క్ ఉండేది.

# ముందుకు పోయేది ఏట్లా!

-మొదటిపేజీ తరువాయి

ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. తెల్లవారుజామునే ఆయన లండన్ నుంచి హైదరాబాద్ వచ్చారు. కవిత చేసిన ఆరోపణలపై ప్రధానంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. సంతోష్ రావుతో కలిసి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడ్డారని మోకిలా వద్ద రూ.750కోట్ల విల్లా ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో పోచంపల్లిని కూడా ఫామ్ హౌస్ కు పిలిపించడం ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో కాళేశ్వరం అంశంపైనా చర్చించినట్లుగా తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్ అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ రిపోర్టు పై సీబీఐ విచారణ జరగనుంది. సీబీఐ డైరక్టర్ స్వయంగా హైదరాబాద్ రావడంతో సీరియస్ గా విచారణ జరుగుతుందని అనుకుంటున్నారు. ఇది పూర్తిగా కాళేశ్వరం పై జరుగుతున్న కుట్రగా రజల్లోకి తీసుకెళ్లాలని కేసీఆర్ నాయకులకు సూచిస్తున్నారు. బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత సమావేశాలు నిర్వహించి, పార్టీ కార్యకర్తల ఉత్సాహాన్ని పెంచేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. కవిత సొంత పార్టీ పెట్టే అవకాశాలపై కూడా చర్చించారు. కవిత పార్టీ పెడితే అనుసరించాల్సిన వ్యూహంపైనా ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. కానీ బీఆర్ఎస్ అంతర్గత



రాజకీయాలతో సమస్యలను ఎదుర్కోటోంది. వీటికి ఎక్కువ ప్రాధాన్యత రాకుండా ఉండాలంటే.. కవితను తక్కువగా టార్గెట్ చేసుకుని.. ప్రభుత్వాన్ని ఎక్కువగా విమర్శించాలన్న అభిప్రాయం వినిపించింది. ఈ సమావేశం సుదీర్ఘంగా సాగే అవకాశాలు ఉన్నాయి.

### హంపి టూర్ పై చర్చోపచర్చలు

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీ అంతర్గత వ్యవహారాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ కావడం, ఆ తర్వాత ఆమె పార్టీకి రాజీనామా చేయడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. బీఆర్ఎస్ వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా కొత్త మలుపులు తిరుగుతోంది. కవిత మద్దతుదారులుగా భావిస్తున్న 'కవితక్క అప్‌డేట్స్' అనే 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా నుంచి వస్తున్న వరుస పోస్టులు పార్టీలో కలకలం రేపుతున్నాయి. తాజాగా ఆ ఖాతా నుంచి చేసిన ఓ పోస్ట్ బీఆర్ఎస్‌లో పెను దుమారం రేపుతోంది.బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే కేటీఆర్‌కు వ్యతిరేకంగా కొందరు సీనియర్ నేతలు కుట్ర పన్నారని ఈ పోస్టులో సంచలన ఆరోపణలు చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన ఓ ముఖ్య నేత పార్టీ ఇస్తున్నారనే నెపంతో కొందరు ఎమ్మెల్యేలను హంపికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. అక్కడ వారు పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని ఆ పోస్టులో వెల్లడించారు."కేసీఆర్ తర్వాత ఆయన కొడుకు కాబట్టి కేటీఆర్‌ను సీఎం చేస్తే మేం ఒప్పుకోం. ఈ పార్టీకి ఓనర్లం మేమే" అంటూ ఆ సమావేశంలో నేతలు వ్యాఖ్యానించినట్లు ఆరోపించారు. అంతటితో ఆగకుండా, పార్టీకి, కేసీఆర్‌కు వ్యతిరేకంగా వారు పాటలు కూడా పాడారని ఆ పోస్టులో పేర్కొనడం గమనార్హం. నేరుగా ఎవరి పేర్లనూ ప్రస్తావించకుండా 'హంపిలో కమలాన్ని మొలకెత్తించాలని అనుకున్న కారు ఓనర్లు' అనే క్యాప్షన్ తో ఈ ఆరోపణలు చేశారు.ఇటీవల కవిత తన రాజీనామా సందర్భంగా ఎమ్మెల్యేల హంపీ టూర్ గురించి ప్రస్తావిస్తూ హరీశ్‌రావుపై పరోక్షంగా విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే అంశంపై మరిన్ని వివరాలు బయటకు రావడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వరుస లీకుల వెనుక ఎవరున్నారు, ఈ ఆరోపణల్లో నిజానిజాలెంత అనే దానిపై బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది.

# జాగృతి కవిత చేరుతుందా...

హైదరాబాద్ : భారత రాష్ట్రసమితి(బీఆర్ఎస్)పై సంచలన తిరుగుబాటు చేసి.. పార్టీ సస్పెండ్‌కు గురైన కల్వకుంట్ల కవిత ఇప్పుడు తన స్వచ్ఛంద సంస్థ జాగృతి పేరుతో రాజకీయం చేయాలని భావిస్తోంది. అయితే ఈ ఆలోచనలను కూడా ఆదిలోనే తుంచే యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యూహాత్మ కంగా పావులు కదుపుతున్నారు. శత్రు శేషం ఉండొద్దన్న కారణంతో తన తోడబుట్టిన చెల్లెలు కల్వకుంట్ల కవితపై రాజకీయంగా కఠిన వైఖరి అవలంబిస్తు న్నారు బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు, సీఎం కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడు సంతోష్‌కుమార్‌పై కవిత అవినీతి ఆరోపణలు చేశారు. దీంతో వెంటనే ఆమెపై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ చర్య కేవలం కవితను రాజకీయంగా ఒంటరిని చేయడానికే కాక, ఆమె పార్టీలోని ప్రభావాన్ని తగ్గించే లక్ష్యంతో జరిగినట్లు కనిపిస్తోంది. కేటీఆర్, తన తండ్రి కేసీఆర్‌తో కలిసి ఎర్రవలి ఫామ్ హౌస్‌లో సుదీర్ఘ చర్చలు జరిపిన తర్వాత, కవిత రాజకీయ కదలికలను అడ్డుకోవడానికి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సమాచారం.తెలంగాణ జాగృతి సంస్థ, కవిత రాజకీయ గుర్తింపుకు ప్రధాన



ఆధారంగా ఉంది. అయితే, కేటీఆర్ ఈ సంస్థను కవిత చేతిలో నుంచి లాగేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా, జాగృతి స్థాపనలో కీలక పాత్ర పోషించిన రాజీవ్ సాగర్, రాజారాం యాదవ్, మఠం బిక్షపతి వంటి నేతలను కేటీఆర్ రంగంలోకి దింపారు. ఈ నేతలు హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో కవితపై తీవ్ర విమర్శలు చేశారు. రాజీవ్ సాగర్, జాగృతి సంస్థలో కవితకు ఎలాంటి హక్కు లేదని, సంస్థ బీఆర్ఎస్‌కు అనుబంధంగా ఏర్పడిందని, దాని నిర్వహణకు తమకే అర్హత ఉందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు కేటీఆర్ ఆధ్వర్యంలో జాగృతిని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో భాగమని స్పష్టమవుతోంది.కవిత బీఆర్ఎస్‌కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన వెంటనే జాగృతిలో చీలిక రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్ కవితను రాజకీయంగా ఒంటరిని చేయడానికి జాగృతి సంస్థను స్వాధీనం చేసుకోవడం ఒక కీలక అడుగుగా కనిపిస్తోంది. ఈ చీలిక జాగృతి సంస్థ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చింది. కేటీఆర్ చర్యలు, బీఆర్ఎస్‌లో తన ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకోవడానికి, కవిత రాజకీయ ప్రభావాన్ని పూర్తిగా తగ్గించడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తున్నాయి. జాగృతి సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా, కవిత రాజకీయ గుర్తింపును బలహీనపరచడం కేటీఆర్ లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ ఆదేశాలకు కట్టుబడి ఉన్నామని రాజీవ్ సాగర్ వంటి నేతలు చెప్పడం, కేటీఆర్ వ్యూహంలో కేసీఆర్ మద్దతు ఉందనే సంకేతాన్ని ఇస్తోంది. ఈ నేపథ్యంలో, కేటీఆర్ చర్యలు బీఆర్ఎస్‌లో రాజకీయ నియంత్రణను తన చేతిలో ఉంచుకోవడానికి ఒక బలమైన ప్రయత్నంగా కనిపిస్తున్నాయి

# మైక్రో ఫైనాన్స్‌తో దోచేస్తున్నారు

ఖమ్మం : :పినపాక నియోజక వర్గం పా రిశ్రా మికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాం తం ఇక్కడ పలుపరిశ్రమలు, సింగరేణి సంస్థ లున్నాయి. వేలాది మంది పేదలు ఆయా పరిశ్రమలలోకి పనులకు వెళ్తుంటారు. పేద, దిగువ మధ్య తరగతి, ఆదివాసి జనాభా గ ణనీయంగా ఉన్న ఏజెన్సీ ప్రాంత గ్రామాల పై మైక్రో ఫైనాన్స్ సంస్థలు గురి పెట్టాయి. పదేళ్ల క్రితం పేద కుటుంబాలను చిన్నా భి న్నం చేసిన సంస్థలు ఇటీవల కాలంలో తిరిగి మళ్లీ చాపకింద నీరులా తమ వ్యాపార కార్యక్రమాలనుమొదలు పెట్టాయి. దీంతో గ్రా మాల్లో మళ్లీ మైక్రో ఫైనాన్స్ (సూక్ష్మ వడ్డీ వ్యాపారం) పడగ విప్పుతూ అధిక వడ్డీలతో పేదలపై బుస కొడుతున్నాయి. అమాయక పేద ప్రజల అవసరాలే ఆసరాగా అధిక వడ్డీలకు రుణాలిచ్చి వారి నడ్డి విరుస్తున్నాయి. పోట పోటీగాపాగా.. అడ్డగోలు వసూళ్లు చేస్తున్నారు. స్పందన, కీర్తన,అన్నపూర్ణ ,బంధన్, ముథూట్, బజాజ్, పిన్ కే ర్, ఐఐ ఎఫ్ఎల్ ఇలా పేర్లు వేరై నా మైక్రో ఫైనాన్స్ వ్యాపారమే వారి లక్ష్యం. పదుల సంఖ్యలో గ్రామా లలో కార్యాలయాలను ఏర్పాటు చేసుకొని పాగా వేశాయి. అవి రూ.8 వేల నుంచి రూ .50 వేల వరకు మహిళలకు రుణాలు ఇస్తున్నాయి. పేద, మధ్య తరగతి జనాలే టార్గెట్ గా చేసి, ఐదు నుంచి పది మంది.సభ్యులతో గ్రూపులు ఏర్పాటు చేసి ఎలాంటి షూరిటీ లేకుండానే ఆధార్,పాన్ కార్డుల తోనే లోన్లు ఇస్తూనే దగాకు తెరలేపుతున్నాయి. ఒక సభ్యురాలికి రూ.50 వేలు అప్పు ఇచ్చే సమయంలోనే ప్రాసెసింగ్ ఫీజు, డాక్యుమెంటేషన్,ఇన్సూరెన్స్ పేర్లు చెప్పి రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు కోత పెడుతున్నాయి. అవసరాన్ని బట్టి వందకు రూ.3 నుంచి రూ.5 చొప్పున వడ్డీవసూలు చేస్తున్నాయి. కిస్తీ లేటైతే రోజుకు రూ. వంద చొప్పున ఫైన్ వసూలు చే స్తున్నాయి. దీంతో




పేదలు వాటిని ఆశ్రయించి అధిక వడ్డీలకు బలవుతున్నారు.కొన్ని మైక్రో ఫైనాన్స్ సంస్థలు అ మాయక మహిళలకు రుణాలు ఇచ్చి వారి నుంచి వాయిదాల రూపంలో వడ్డీ డబ్బులనుఅధికంగా వసూలుచేస్తున్నాయి. ఒకటి, రెండు రోజులు వడ్డీ చెల్లింపులు ఆలస్యమైతే పెద్ద మొత్తం లో జరిమానాలు విధిస్తూ వారి నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నాయి. అధిక వడ్డీపై మహిళలు ప్రశ్నిస్తే సంస్థల ప్రతినిధులు దురుసుగా ప్రవర్తిస్తు, మహిళలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రుణాలు తీసుకున్న వారితో పాటు గ్యారెంటీగా ఉన్న వారిని వేధింపులకు గురి చేయడంతో కొంత మంది వీరి ఆగడాలు భరించలేక గ్రామాలను వదిలి వెళ్లిన సంఘటనలువెలుగు చూస్తున్నాయి.

కొడుకు చదువు.. కూతురి విదేశీ విద్య.. లేక పెళ్లి ఇంకా ఆసుపత్రి ఖర్చులు.. లేదా పెట్టుబడులు అవసరం ఏదైనా ఆదుకోడానికి మేమున్నా మంటూ అండగా నిలుస్తారు. అవసరం ఎంతైనా సాయం చేస్తారు. వారం వారం చెల్లించాలంటూ సున్నితంగా చెబుతారు. వారి వలలో పడితే ఇక అంతే సంగతులు.. చెల్లింపు ల్లో ఏమైనా తేడా జరిగిందా పరువు గోవిందా.. కుటుంబం పరువు నిండా గంగలోకలిసి పోయినట్టే. ఇలా పరు వుకు భయపడి మళ్లీ వాళ్లదగ్గరే ఇంకొంచం పెద్ద మొత్తంలో వడ్డీకి తీసుకుని ఆ అప్పును తీర్చడానికి కొత్త అప్పు చేస్తూ , వాటికి వడ్డీలు ఆపైన చక్రవడ్డీలు అపరాధ రుసుంలుచెల్లిస్తూ చివరకు ఆర్థికంగా నష్టపోతున్నారు. సిబ్బంది వసూళ్ల కోసం తమ ప్రాంతాల్లోకి వస్తున్నారంటేనే రుణాలు తీసుకున్నవారు వణికిపోతు న్నారు.

ఇక్కడి గిరిజనంలో ఉన్న అమాయ కత్వాన్ని ఆసరా చేసుకుని తక్కువ వడ్డీ పేరిట అప్పులు అంటగట్టడం, ఆనక చెల్లించలేక సతమతమౌతున్న పరిస్థితుల్లో గ్రూపు లో ఉన్న ఇతరుల నుంచి వత్తిడి పెట్టడం.. పరువు తీస్తామంటూ బెదిరింపులకు పాల్పడడం షరా మామూలుగా మారింది. గతం లో ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వం నిషేధం విధించి నప్ప టికీ.. మారిన పరిస్థితుల్లో సరళీ కరణ ముసుగులో మళ్లీ సూక్ష్మ రుణ సంస్థల వసూళ్ల పర్వం కొనసాగుతునే ఉంది. ఉన్నఫళం గా అప్పు ఇస్తుండడమేసమాన్యులు వీరి పాలి ట పడి బలై పోవడానికి మార్గంగాఉంది. ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి అనుమతులులేకుండానే కోట్ల రూపాయల లావాదేవీలు జరుపుతూ స్థానికంగా గ్రామాల్లో బోర్డులు పెట్టి మరీ తమ కార్యకలాపాలు నిర్వహిస్తుండడం గమనార్హం.

## అందమైన ఆహారం వెనుక..

## అంతులేని కల్తీ ఆహార విక్రయం

హైదరాబాద్ : నోరూరించే రుచికర ఆహారం తిందామని హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు ఆశ్రయిస్తున్న ప్రజల ఆరోగ్య చెలగాటమాడుతూ వ్యాపారం నిర్వహిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు హోటల్లు ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు. ఉప్పల్ నియోజకవర్గంలోని పెద్ద పెద్ద హోటల్ నుంచి చిన్న చిన్న హోటల్లు రెస్టారెంట్ ఫాస్ట్ సెంటర్లు అందరూ ఒకటే బాటగా నాణ్యత లేని ఆహార పదార్థాలు వంటకాలు తయారుచేసి అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు మల్లాపూర్ నాచారం చిల్కానగర్ ఉప్పల్ ప్రాంతాలలో రోడ్ సైడ్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కుప్పలు తెప్పలుగా ఎక్కడపడితే అక్కడ పెట్టి నాణ్యత లేని ఆహార పదార్థాలు తయారు చేస్తూ అనారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. శుభ్రతను గాలికి వదిలేసి ప్రధానంగా మాంసాహారం విక్రయాలను నిర్వహించి హోటలు రెస్టారెంట్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కొంతమంది యజమానులు లైవ్ లో మటన్ చీకులను స్వయంగా కొనుగోలు చేసి వాటిని తమ తమ హోటల్ రెస్టారెంట్ విక్రయిస్తూ 80 శాతం నిబంధనలు పాతర వేసి వంటకాలు తయారు చేస్తూ భోజనం భోజన ప్రియులకు షాక్ ఇస్తున్నారు.రంగు సాసులతో కలిపి వంటకాలు చూస్తూ వారి బిల్లు చెల్లించి వెళ్తున్నారు. పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కల్తీ ఆహార విక్రయాలపై అటు జిహెచ్ఎంసి కానీ నిఘా పెట్టాల్సిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కానీ వీటి జోలికి వచ్చిన దాఖలాలే లేవు. చనిపోయిన రోగాల బారిన పడిన గొర్రె మేక మాంస విక్రయాలు భారీ ఎత్తున జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని ఆరోపలు సైతం వినపడుతున్నాయి. చనిపోయిన మేక కోడి మాంసాలను ఫ్రిజ్లో నిలువ నిలువ చేస్తూ ఆయా మటన్ చికెన్ లతోనే ఆహార వంటకాలు తయారుచేసి ప్రజల ఆరోగ్యంతో

## ట్యాంక్‌బండ్‌కు సీఎం రేవంత్..

-మొదటిపేజీ తరువాయి

సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు సమాచారం. నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించారు. రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. నిమజ్జనం జరుగుతున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సీఎం స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టు

హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా భారీగా డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టయ్యింది. 30 వేల కోట్లు విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో తయారు చేస్తున్న డ్రగ్స్‌ను దేశ, విదేశాలను సరఫరా చేస్తున్నట్లు మహారాష్ట్ర పోలీసులు గుర్తించారు. మేడ్చల్ కేంద్రంగా డ్రగ్స్ తయారుచేస్తున్న 13 మంది ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. మేడ్చల్‌లోని ఎండీ డ్రగ్స్ కంపెనీని పోలీసులు సీజ్ చేశారు. అత్యంత ప్రమాదకరమైన ఎక్స్‌టీసీ, ఎక్స్‌టీసీ మోలీ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 32 వేల లీటర్ల రా మెటీరియల్‌ను మహారాష్ట్ర పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత నెలలో మహారాష్ట్ర పోలీసులకు విదేశీయుడు పట్టుబడ్డాడు. విదేశీయుడు ఇచ్చిన సమాచారంతో మహారాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విదేశీయుడి నుంచి రూ.25 లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో మేడ్చల్‌లో క్రైమ్ బ్రాంచ్ దాడులు చేసింది. వెయ్యి కిలోల కెమికల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సప్లయర్లు, మాన్యుఫాక్చరర్లు , డిస్ట్రిబ్యూటర్లు కలిసిన భారీ నెట్‌వర్క్‌ని మహారాష్ట్ర పోలీసులు ఛేదించారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో

## రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

శ్రీహరి, స్థానిక శాసన సభ్యులు తుది మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల వలె ముందుకు తీసుకువెళుతున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు ఎవరిది, ఏ స్థాయిలో ఉందో చూసి వెంటనే లబ్ధిదారుని ఖాతాలో ప్రతి సోమవారం డబ్బులు జమచేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి కాంగ్రెస్ శ్రీరామరక్ష అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబం స్వంత ఇల్లు లేదు అని బాధపడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామనీ చెప్పారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5.00 లక్షల చొప్పున రూ. 22,500 కోట్ల నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు.

## కుటుంబ బంధంలో దళపతి?

-మొదటిపేజీ తరువాయి

పేగు బంధంతోటే ఆయన కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారని ఖచ్చితంగా అర్థం చేసుకోవచ్చు. మిగిలిన నేతలను పార్టీకి పంపించిన కేసీఆర్ కవిత విషయంలో ఒక అడుగు వెనక్కు వేసినట్లే అవుతుంది... నిజానికి ఇకపై ఏ జరిగే ఎన్నికల్లోనైనా బీఆర్ఎస్ దే విజయం అని భావించారు. తాను ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఉన్నప్పటికీ తనపట్ల ఆదరణ, ఇమేజ్ చెక్కు చెదరలేదని నమ్మారు. కానీ కవిత ఇష్యూతో ఆ నమ్మకం సడలిపోయింది. ఒకవైపు అనారోగ్యం, మరొకవైపు కుటుంబ పరంగా పార్టీలో తలెత్తిన విభేదాలు కేసీఆర్ ను మరింత కుంగదీస్తున్నాయనే అనుకోవాలి. ఈ ఘటన కేవలం కుటుంబంతో సరిపోదన్నది ఆయనకూ తెలుసు. భవిష్యత్ లో నేతలు ఎవరూ తనను కేర్ చేయరన్న విషయమూ ఆయనకు అర్థం అయింది. పార్టీ పై పట్టు చేజారిపోతున్నట్లే కనిపిస్తుంది. కఠిన నిర్ణయం తీసుకోలేక.. చూస్తూ ఉండలేక ఫామ్ హౌస్ లోనే గులాబీ బాస్ మదనపడుతున్నాడు. తెలంగాణలో ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ఆటోమేటిక్ గా తన వైపునకు మళ్లుతుందని, విజయం తథ్యమని భావించారు. అందుకే ఆయన అసెంబ్లీ సమావేశాలకు కూడా హాజరు కాకుండా దూరంగా ఉన్నారు. కానీ కల్వకుంట్ల కవిత కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పడంతో ఉన్న ఇమేజ్ అంతా ఒక్కసారిగా పడిపో?యింది. హరీశ్ రావు, సంతోష్ రావుల కన్నా కేసీఆర్ కే ఈ విషయంలో ఎక్కువ చెడ్డపేరు వచ్చిందని చెప్పాలి. కల్వకుంట్ల కవితను తొలినాళ్లలోనే కంట్రోల్ చేసి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోవచ్చని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. శృతి మించిపోయే వరకూ వేచి ఉండటంతో జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, దీని నుంచి బయటపడటం ఇక కష్టమేనని అంటున్నారు నిజానికి కవిత ఆరోపించినట్లుగా కేసీఆర్ ఎవరి మాట వినరు. ఎవరో చెబితే ఆయన తన నిర్ణయాన్ని అమలు పర్చే రకం కాదు. తనకంటూ ఒక ఆలోచన ఉంటుంది. ఆ ఆలోచన ప్రకారమే కేసీఆర్ వెళతారు. హరీశ్ రావు కానీ, సంతోష్ రావు కానీ, జగదీశ్ రెడ్డి కానీ ఆయన నిర్ణయాలను అమలు పర్చేవారే. అంతే తప్ప ఆయనను ప్రభావం చేసే శక్తి ఎవరికీ లేదు. అందుకే కవిత చేసిన వ్యాఖ్యల్లో ఆయనను ఎవరో మభ్యపెడుతున్నారని కానీ, లోబర్చుకున్నారని కానీ తెలంగాణ సమాజం భావించే పరిస్థితి ఉండదు. రక్తపు చుక్క పడకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న కేసీఆర్ రక్త సంబంధంతో ఇప్పుడు తన పార్టీకే ముప్పు తెచ్చుకున్నారన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

## వణికిస్తున్న విషజ్వరాలు

నిజామాబాద్, సెప్టెంబర్ 5, (న్యూస్ పల్స్)

కామారెడ్డి జిల్లాలో డెంగ్యూ పంజా విసురుతుంది. మరోవైపు చిన్నారులకు సర్ది దగ్గి వైరల్ జరాలతో సతమతమవుతు న్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రి ఉన్న సరిపడ మందులు కూడా అందుబాటులో ఉండడం లేదు. మరోవైపు వైద్య సేవలు కంటి తుడుపు చర్యలుగా చేపడుతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. ప్లేట్ ప్లేట్లు తగ్గి ఆసుపత్రుల పాలవుతున్నారు.సరైన అవగాహన లేక వ్యాధి బారిన పడుతున్నారని వైద్యులు అంటున్నారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే వైరల్ పేవర్, డెంగ్యూ, గూనియా లాంటి ప్రాణాంతక వ్యాధులు దరిచేరవని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రభుత్వాసుపత్రులకు వస్తున్న రోగులను కొందరు వైద్యులు ప్రైవేట్ క్లినిక్కు ఏర్పాటు చేసుకొని అక్కడికి రెఫర్ చేస్తున్నట్లు రోగుల ఆరోపిస్తున్నారు.కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ బారిన పడి రోగులు చికిత్స పొందుతుండగా మరి కొంతమంది రోగులు ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయానికి రావడంలేదని రోగు లు ఆరోపిస్తున్నారు. వచ్చిన రోగులకు వైద్య సేవలను కంటి తుడుపు చర్యగా సేవలందిస్తున్నారని రోగులు పేర్కొంటున్నారు. ప్రైవేట్ క్లినిక్ ఏర్పాటు చేసుకొని ఎక్కువ శ్రద్ధ ప్రైవేట్ ఆస్పత్రులపైనే వైద్యులు మొగ్గు చూపుతున్నారని రోగుల ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు కామారెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి ఓపి రోగులు 500 వరకు వస్తుండగా అడ్మిట్ మాత్రం 50 వరకు మాత్రమే రోగులు చేరుతున్నారు.మిగతా రోగులు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్సలు పొందుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రి లలో ప్రైవేటు పరీక్షలు చేయిస్తూ వేల రూపాయలు దండుకుంటున్నారు. ఒక్కో పరీక్ష కు 50 శాతం డబ్బులు రేపర్ చేసిన వైద్యునికి మిగతా 50 శాతం డబ్బులు పరీక్ష కేంద్రం నిర్వాహకులకు పంచుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. పర్యవేక్షిం చాల్సిన వైద్యాధికారులు పట్టించుకోకుండా నెలసరి మామూ ళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం డెంగ్యూ, చికెన్ గున్యా, సర్ది ,దగ్గు, వైరల్ ఫీవర్లతో ప్రజలు సతమతమవుతున్నారు. ప్రభుత్వాసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆస్పత్రిలో సైతం రోగులు కిటకిటలాడుతున్నారు. సీజనల్ వ్యాధులు అంటూ వైద్యులు చెప్తున్నారు.

## సంపాదకీయం

# తాతాబామ్మల వెలుగు జిలుగులు

మన జీవితంలో ప్రముఖ పాత్రను పోషించే నిన్నటితరం నేతలు నేటి మన తాతాబామ్మలు. మన కుటుంబానికి వారే కనిపించని తల్లి వేర్లు.మన కుటుంబ వృక్షానికి శిఖరాగ్రంలో వారు ఉన్నారు. గ్రాండ్‌పేరెంట్స్ లేదా తాత, బామ్మలు గత తరం పౌర సమాజ యంత్ర ఇంధనాలు. నిన్నటి జయాపజయాలకు వారే పునాదులు. ఒక వ్యక్తి తల్లితండ్రుల తల్లిదండ్రులను తాత బామ్మలుగా ముద్దుగా పిలుస్తాం. తండ్రి గారి తండ్రి లేదా తల్లి గారి తండ్రిని తాత అని పిలుస్తాం. అలాగే తండ్రి గారి తల్లి (నానమ్మ) లేదా తల్లి గారి తల్లిని (అమ్మమ్మ) బామ్మ అని అంటున్నాం. వీరినే గ్రాండ్‌పేరెంట్స్ అని ఆంగ్లంలో వ్యవహరిస్తున్నాం. మీ పిల్లలు మీ తల్లితండ్రులకు మనుమలు లేదా మనుమరాళ్లు (గ్రాండ్ చిల్డ్రన్) అవుతారని మనకు తెలుసు. తాత, బామ్మలతో మనుమలు లేదా మనుమరాళ్లతో విడదీయరాని సంబంధం ఏర్పడుతుంది. నేటి డిజిటల్ న్యూక్లియర్ ఫ్యామిలీ కాలంలో తాతాబామ్మలకు దక్కవలసినంతగా ఆదరణ, ప్రేమ, ఓదార్పు అందడం లేదు. తాతాబామ్మలతో మనుమలు, మనుమరాళ్లు అత్యంత చనువుగా, రక్త సంబంధంతో ఏకమై పోతారు. గతంలో కుటుంబ పెద్దలుగా భారాన్ని మోసి, బాధ్యతగా వారి ఎదుగుదలకు జీవితాలను దారపోసి వృద్ధాప్యంలో తాతాబామ్మలుగా ఎవరికీ పట్టని, గిట్టని ముసలి వాళ్ల వలె దీనంగా బతుకులను కొనసాగిస్తున్న తాతాబామ్మలకు ప్రేమను పంచడం, వారి బాగోగులు పట్టించుకోకపోవడం, వారి పట్ల తర్వాత తరానికి వారి పాత్రను అవగాహన కల్పించడం, అవసర సమయాల్లో వారికి ఊతకర్రలుగా మఆరడం, వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలపడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రచి ఏట కార్మికపు దినం (సెప్టెంబర్ తొలి సోమవారం) తర్వాత వచ్చే తొలి ఆదివారం రోజున, అనగా 07 సెప్టెంబర్ 2025న "జాతీయ తాతబామ్మల దినోత్సవం (నేషనల్ గ్రాండ్‌పేరెంట్స్ డే)" పాటించడం 1960ల్లో ప్రారంభం అయ్యింది. జాతీయ గ్రాండ్‌పేరెంట్స్ దినోత్సవాన్ని ప్రారంభించిన మరియన్ లుసైల్–మాక్ క్వేడ్ దంపతులకు 14 మంది సంతానం, 43 మంది మనుమలు–మునుమరాళ్లు, 10 ముని మనుమలు–మనుమరాళ్లు, ఒక ముని ముని మనుమడు–మనుమరాలు ఉన్నారు. ఈ దినోత్సవం రోజున మన తాతబామ్మలతో కలిగి గడపడం, పిక్నిక్‌కు వెళ్లడం, గత గుర్తులను నెమరు వేసుకోవడం, దూరంగా ఉన్నట్లు అయితే గిఫ్టులా లేదా కార్డులను పంపించడం, వారి దీవెనలను తీసుకోవడం, వారిని సంతోష పెట్టే కార్యాలు నిర్వహించడం, వారు చెప్పిన కథలను గుర్తు చేసుకోవడం, వారి అనుభవాలతో మన జీవన గమనాలను నిర్దేశించుకోవడం, వారితో ఫోటోలు దిగడం, వారి ఆరోగ్యాలను తెలుసుకోవడం పట్ల ఆసక్తి చూపడం, మనుమలు–మునుమరాళ్లు లేని తాతాబామ్మలతో కొంత కాలం గడపడం లాంటి సత్కార్యాలు చేపట్టవచ్చు. అపార మనుభవం పునాదిగా మన తాతాబామ్మలు మనకు అవసరమైన సమయాల్లో మంచి సూచనలు, జాగ్రత్తలు, మార్గ నిర్దేశాలు చేస్తారు. తమ అపార వివేకం, జయాపజయాల అనుభవంతో కుటుంబానికి సురక్షిత గమనాన్ని చూపగలరు. నిన్నటి "సూపర్ హీరోలు" నేటి మన గ్రాండ్‌పేరెంట్స్. తాతాబామ్మలతో మనుమలు–మునుమరాళ్లకు విడదీయరాని బేషరతు ప్రేమ, అనుబంధం, ఆప్యాయతలు ఉంటాయి. తాతాబామ్మలతో మనుమలు–మనుమరాళ్లు చేసే ఆలింగనాల్లో పవిత్ర ప్రేమ ఇమిడి ఉంటుంది. తాతాబామ్మలు చెప్పే చిట్టిపొట్టి కథలు మనుమలు–మనుమరాళ్లకు రేపటి జీవిత పాఠాలు. వారు చెప్పే నీతి కథలు, ఆసక్తికర అంశాలు రేపటి తరానికి వ్యక్తిత్వ వికాస పాఠాలుగా మారిపోతాయి. తాతాబామ్మలకు మనం ఊత కర్ర కావాలి. మనం కాలు జారినపుడు వారు మనకు ధైర్యాన్ని నూరి పోస్తారు. నేటి మనుమలు–మనుమరాళ్లు వారి వారి తాతాబామ్మలకు అపరిమిత ప్రేమ, ఆదరణ, గౌరవం అందజేయాలని మరువరాదు. తాతాబామ్మలను కలిగి ఉండడం ఓ అదృష్టం. వారు మన కుటుంబానికి అనుభవ పాఠాలు నేర్పుతారు. వారిని సంతోష పెట్టడం మన కనీస కర్తవ్యం. వారిని ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పెట్టరాదు. నేటి తండ్రి రేపటి తాత అని, నేటి మనుమలు రేపటి తండ్రి అని మరువరాదు. తాతాబామ్మలు అత్యుత్తమ గుణగణాలు, నైతికత, మానవీయ విలువలను ప్రేమగా, అవలీలగా, ఉచితంగా, ఆసక్తికరంగా నేర్పే మేధావులు అని గుర్తుంచుకోవాలి. నేటి పిల్లల ఎదుగుదలలో తాతాబామ్మల పాత్ర అనిర్వచనీయం. భారత్‌లో పెళ్లిళ్లు త్వరగా చేయడం వల్ల 50 ఏండ్లకే తాతాబామ్మలుగా మారుతున్నారు. న్యూక్లియర్ కుటుంబాల సంస్కృతి పెరగడంతో తాతాబామ్మలు ఎవరికీ కాని వారు అవుతున్నారు, ఆర్థిక ఇబ్బందుల్లో సతమతం అవుతున్నారు. నిరాదరణకు గురి అవుతున్నారు. బలవంతంగా అనాథాశ్రమాల్లో చేరుతున్నారు. వారి సంతానం నుంచి దూరం అవుతున్నారు. చివరి రోజుల్లో శోక సముద్రంలో మునిగి ఊపిరాడక శ్వాస వదులుతున్నారు. ఏ విధంగా ప్రవర్తించినా తాతాబామ్మలకు ముడనుమలు–మనుమరాళ్లు చిట్టి పొట్టి యువ రాజులు, యువ రాణులే అని గమనించాలి. తాతాబామ్మలను గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలి. వారి జీవిత చర్మ అంకం సుఖ సంతోషాలతో కొనసాగే విధంగా చూసుకోవాలి.

# ఖగ్రాస రాహుగ్రస్త చంద్రగ్రహణం విశేషం





ఖగ్రాస రాహుగ్రస్త చంద్రగ్రహణం భాద్రపద పూర్ణిమ ఆదివారం సంభవించ బోయే విశేషమైన ఆకాశ సంఘటన. మనిషి ఆకాశాన్ని పరిశీలించడం ప్రారంభించిన నాటి నుండి చంద్రుడు అతనికి రహస్య మయమైన ఆకర్షణగా నిలిచాడు. పౌర్ణమి రోజున చంద్రుడు సంపూర్ణ కాంతితో మెరిసి పోతాడు. అయితే కొన్ని సందర్భాల్లో భూమి నీడలోకి ప్రవేశించి నల్లటి లేదా ఎర్రటి వర్ణంతో మారిపోతాడు. అదే చంద్రగ్రహణం. భూమి, సూర్యుడు, చంద్రుడు ఒకే రేఖలో చేరినప్పుడు భూమి నీడ చంద్రునిపై పడుతుంది. సూర్యుడికి, చంద్రుడికి మధ్యగా భూమి వెళ్ళినప్పుడు, భూమి నీడ చంద్రుడిని పూర్తిగా కప్పివేస్తుంది. చంద్రుడు పూర్తిగా భూమి నీడలో మునిగితే దాన్ని ఖగ్రాస చంద్రగ్రహణం అంటారు. ఈ సమయంలో చంద్రుడు రక్తవర్ణంలో మెరిసిపోతాడు. దీనిని రక్త చంద్రుడు లేదా బ్లడ్ మూన్ అని పిలుస్తారు. 2025 సెప్టెంబర్ 7 ఆదివారం భాద్రపద పూర్ణిమ రోజున జరిగే ఈ ఖగ్రాస చంద్ర గ్రహణం భారత దేశంలో పూర్తిగా దర్శనమిస్తుంది. భారత ఖగోళ పరిశోధన మండలి గణనల ప్రకారం ఈ గ్రహణం ఈ గ్రహణం రాత్రి 9 గంటల 58 నిమిషాలకు భారత కాల మానం ప్రకారం ప్రారంభమవుతుంది. పాక్షిక గ్రహణం ప్రారంభం: సెప్టెంబర్ 7, 2025, రాత్రి 9:57:05 గంటలకు, గరిష్ట గ్రహణం (శిఖరం): సెప్టెంబర్ 7, 2025, రాత్రి 11:41:50 గంటలకు, పాక్షిక గ్రహణం ముగింపు: సెప్టెంబర్ 8, 2025, తెల్లవారు జామున 1:26:35 గంటలకు. భారత దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పూర్తిగా కనిపిస్తుంది. గ్రహణ వేధ ప్రారంభం: సెప్టెంబర్ 7, 2025, మధ్యాహ్నం 12:57:05 గంటలకు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారికి గ్రహణ వేధ: సెప్టెంబర్ 7, 2025, సాయంత్రం 6:57:05 గంటలకు, గ్రహణ వేధ ముగింపు: సెప్టెంబర్ 8, 2025, ఉదయం 5:20:00 గంటలకు... ఈ సమయాలు దేశవ్యాప్తంగా స్వల్ప తేడాలతో కనిపిస్తాయి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో ఈ గ్రహణం స్పష్టంగా దర్శనమిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఇది ఆసియా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, యూరప్, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో కనిపించనుంది. ముఖ్యంగా భారత దేశం, శ్రీలంక, నేపాల్, ఆస్ట్రేలియా, ఆఫ్రికా తూర్పు దేశాల్లో సంపూర్ణ ఖగ్రాసం స్పష్టంగా వీక్షించవచ్చు. అమెరికా ఖండంలో మాత్రం భాగంగా మాత్రమే కనిపిస్తుంది. చంద్ర గ్రహణం పూర్వాభాద్ర, శతభిషా నక్షత్రాలలో శనీశ్వరుడు అధినేత అయిన కుంభ రాశిలో ఏర్పడనుంది. ఈ నేపథ్యంలో చంద్ర గ్రహణాన్ని కుంభ, సింహ రాశుల వారు గ్రహణాన్ని చూడకుండా ఉండటం మంచిది. చరిత్రలో చంద్ర గ్రహణాలు అనేక సందర్భాల్లో మానవ జీవనాన్ని ప్రభావితం చేశాయి. 1504 జనవరి 29న క్రిస్టోఫర్ కొలంబస్ జమైకాలో స్థానికులను ప్రభావితం చేసేందుకు చంద్ర గ్రహణాన్ని ఉపయోగించాడు. 1910 ఫిబ్రవరిలో హేలీ ధూమ కేతువు సమీపంలో ఉన్నప్పుడు సంభవించిన చంద్రగ్రహణం ప్రపంచ వ్యాప్తంగా భయాందోళనలు కలిగించింది. 2018 జూలై 27న 21వ శతాబ్దంలోనే అతి దీర్ఘమైన ఖగ్రాస చంద్రగ్రహణం జరిగి 1 గంట 43 నిమిషాలపాటు కొనసాగింది. 2022 నవంబర్ 8న జరిగిన చంద్రగ్రహణం ఆసియా, ఆస్ట్రేలియా, అమెరికాలో అద్భుతంగా కనిపించింది. దాదాపు 100 సంవత్సరాల తర్వాత పితృపక్షం ప్రారంభం వేళ చంద్ర గ్రహణం ప్రారంభమవుతుంది. పురాణాల ప్రకారం సముద్ర మథనంలో అమృతాన్ని దొంగిలించిన రాహువు విష్ణువు సుదర్శన చక్రముతో శిరస్సు కోల్పోయి గ్రహ శక్తులుగా మారాడు. అప్పటి నుండి రాహువు సూర్యుడు, చంద్రుణ్ణి తరచుగా గ్రహిస్తూనే ఉంటాడని విశ్వాసం. అందువల్ల చంద్ర గ్రహణం రోజున ఉపవాసం చేయడం, మంత్ర జపం చేయడం, స్నానం చేసి దానం చేయడం శ్రేయస్కరమని శాస్త్రోక్తం. తులసి ఆకులు ఆహారంలో వేసి భద్ర పరచడం, గ్రహణ సమయం మొత్తం విష్ణు నామస్మరణ చేయడం పుణ్యప్రదమని స్మృతులు చెబుతున్నాయి. పితృ దేవతలకు తర్పణం చేయడం కూడా విశేష ఫలప్రదం. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం చంద్ర గ్రహణం రాశులపై ప్రభావం చూపుతుంది. కర్కాటక, మకర రాశుల వారికి ఇది శుభప్రదమని, మిథున, ధనుస్సు రాశుల వారికి ఆర్థిక, మానసిక ఒత్తిడులు తలెత్తవచ్చని విశ్లేషణలు ఉన్నాయి. వృషభ, తుల, వృశ్చిక, కుంభ రాశుల వారికి మిశ్ర ఫలితాలు ఉంటాయి. అయితే భక్తి, జపం, ధ్యానం ద్వారా ప్రతికూలతలు తగ్గుతాయని విశ్వాసం. శాస్త్రీయంగా చంద్ర గ్రహణం ఖగోళ శాస్త్రవేత్తలకు పరిశీలనకు అరుదైన అవకాశం. టెలిస్కోపులతో చంద్రుని వర్ణ మార్పులను, భూమి వాతావరణ ప్రభావాలను అధ్యయనం చేస్తారు. చంద్రగ్రహణం భూమి వాతావరణ స్థితిగతులను అంచనా వేసే సహజ పరిశోధన. మొత్తానికి 2025 భాద్రపద పూర్ణిమ ఆదివారం సంభవించే ఖగ్రాస రాహు గ్రస్త చంద్రగ్రహణం శాస్త్రపరంగా అరుదైన దృశ్యం, పురాణ దృష్టిలో రాహు చంద్రుని కల్పిత సంగ్రామం, ధార్మికంగా పుణ్యకర సమయం, జ్యోతిష్య పరంగా గణనీయమైన ప్రభావం కలిగిన సందర్భం. గ్రహణాలు ఆసక్తికరమైన ఖగోళ సంఘటనలు అయినప్పటికీ, చంద్రగ్రహణం కేవలం ఆకాశపు నీడ మాత్రమే కాదు, అది శాస్త్రం, పురాణం, ధర్మం, సంస్కృతి అన్నింటినీ మిళితం చేసే అపూర్వమైన అనుభవం.

# అజారామరాలు... ఉషశ్రీ పురాణ వ్యాఖ్యానాలు

తెలుగు వారికి పరిచయం అక్కర్లేని పేరు ఉషశ్రీ. తెలుగునాట ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాతగా, సాహిత్య రచయితగా, తమ రామాయణ భారత ప్రవచనాల ద్వారా తెలుగుసీమలో ఉషశ్రీ అందరికీ సుపరిచితులు. ఆప్పట్లో ఆయన గొంతుని, మాట సరళిని గుర్తు పట్టలేని తెలుగు శ్రోతలు లేరంటే అది అతిశయోక్తి కానేకాదు. ధర్మ సందేహాలు అనే పదబంధం వినబడితే ఉషశ్రీ గుర్తుకు రాక మానరు. ఆకాశవాణి ద్వారా ఆ కార్యక్రమాన్ని అంతగా ప్రాచుర్యం గావించారు ఉషశ్రీ. పురాణ ప్రవచనంలోనే కాక ప్రత్యక్ష వ్యాఖ్యానాల లోనూ తెలుగు శ్రోతలపై చెరగని ముద్ర వేసిన 'గళగంధర్వుడు' ఉషశ్రీ. తెలుగు దేశంలో రేడియో స్వర్ణయుగ వైభవాన్ని శిఖరస్థాయికి చేర్చిన దిగ్దంతులలో అగ్ర తాంబూలం ఆయనదే అనడం అతిశయోక్తికాదు. ఉషశ్రీ (మార్చి 16, 1928 – సెప్టెంబరు 7, 1990) అసలు పేరు పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు అగ్రహారంలో 1928 (ప్రభవ తెలుగు సంవత్సరం) సంవత్సరం మార్చి 16 (ఫాల్గుణ బహుళ త్రయోదశి) న జన్మించారు. తండ్రి ఆయుర్వేద వైద్యులు పురాణపండ రామూర్తి, తల్లి కాశీ అన్నపూర్ణ. వారికి నలుగురు సంతానం. డాక్టర్ గాయత్రి, పద్మావతి, వైజయంతి, కళ్యాణి. జాతీయోద్యమ సమయంలో కాకినాడలో కాంగ్రెస్ పార్టీకి ప్రతినిధిగా పని చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక వేదికల ద్వారా రామాయణం, మహాభారతం మహాభాగవతం ప్రవచనం చేశారు. ఆకాశవాణిలో పని చేస్తున్నప్పుడు భారత, రామాయణ, భాగవతాలను ప్రతి వారం సీరియల్‌గా చెపుతూ, అశేష తెలుగు శ్రోతలను ఉర్రూత లూగించారు. పురాణాలను పుక్కిట పట్టిన సాహితీ ద్రష్ట. రామాయణ భారతాలు పనికిమాలిన గ్రంథాలు అని నిరసించే హేతు వాదులనూ, అవి పరమ పవిత్రమయిన మత గ్రంథాలు అని గుడ్డిగా ఆరాధించే చాందసులను ఇద్దరినీ సమానంగా నిందించి, ఈ రామాయణ భారతాలు మానవజాతి సర్వకాలాల లోనూ సుఖశాంతులతో మనుగడ సాధించడానికి అవసరమయిన విశేషాలను అందించే గ్రంథాలు మాత్రమే అనీ, అందుచేతనే ఇవి ఇన్నివేల సంవత్సరాలు జీవించ గలిగాయనీ ఉషశ్రీ స్పష్టం చేశారు. రేడియోలో ఉషశ్రీగా పేరొందక ముందు కవిత్వం, గేయాలు, యక్షగానాలు, ఎన్నో కథలు, నవలికలు రాసారు. ఎమెస్కో వారు కూడా ఎన్నో ప్రచురించారు. రేడియోలో వార్తలు కూడా చెప్పేవారు. రేడియో నాటకాలు రాసేవారు. రేడియో నాటకాల్లో పాల్గొనేవారు. 1973 లో రేడియోలో భారత ప్రవచనం ప్రారంభించాడు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. అప్పట్లో, దూరదర్శన్ లేదు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. ఆయన ఉచ్చారణ ఎంత గంభీరమో, రచనా శైలి కూడా అంతటి నారికేళపాకంగా ఉండేది. శ్రోతలు రేడియోల ముందు నుండి కదలక ఉండేవారు. భగవద్గీతను, సుందరాకాండను పండిత పామరులను అలరించేలా, అందరికీ అర్థమయ్యేలా చేశారాయన. ధర్మసందేహాల కార్యక్రమం రేడియోలో వస్తూంటే పండిత పామరులనే బేధాల్లేకుండా రేడియోకి అతుక్కుని పోయేవారు. అయన కార్యక్రమం ప్రారంభం అయినంటే, రిక్షా కార్మికులు మొదలుకొని, రోడ్లపై నడిపేవారు కూడా ఆగి, రేడియో ఉన్న షాపు వద్ద విని వెళ్ళేవారు. రోడ్లపై జనసంచారం ఉండేది కాదు. నేటి క్రికెట్ మాచ్ కి మించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమం అది. మొదట శనివారం నాడు పది నిమిషాల కార్యక్రమంగా మొదలై తరువాత శ్రోతల కోరికపై అరగంట, ఆ తర్వాత ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మార్చక తప్పలేదు. ఉషశ్రీ వాణి, ప్రత్యేకమైన బాణీ శ్రోతల్ని యెంతగా ఉర్రూత లూగించేవంటే వ్యాసపీఠం ప్రసారాల్ని నిలిపి వేసినప్పుడు రెడియో స్టషన్ యెదుట ధర్నాలు కూడా జరిగేవి. ఉషశ్రీ స్వరానికి వున్న పాపులారిటీకి అది మచ్చుతునక. దీన్ని బట్టి ఆయన కార్యక్రమాలు శ్రోతలను ఎంతగా ప్రభావితం చేశాయో స్పష్టం అవుతున్నది. 1979 లో పి.వి.ఆర్.కె ప్రసాద్ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉన్నపుడు ఉషశ్రీ చేత భాగవతం రాయించి పాతికవేల ప్రతులు ముద్రింప జేసి అతి తక్కువ ధరలో భక్తులకు అందించారు. అయితే ఆయన రెండున్నర రూపాయలకు విక్రయించే చర్యలు గైకొనగా, తర్వాత వచ్చిన అధికారులు తొమ్మిది రూపాయలకు పెంచారు. భారతం, రామాయణాలు కూడా పదివేల ప్రతులు ముద్రించి కృష్ణా పుష్కరాల సమయంలో విడుదల చేశారు. దైవభక్తి, దేవుడిమీద అచంచల విశ్వాసం, జాలి, దయ, కరుణ, సున్నితత్వం, సేవా దృక్పథం, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం ఆయన స్వభావం. ఆయన తనకు మాత్రమే తెల్సి ఇంకెవ్వరికీ చెప్పకుండా చేసిన సాయాలు, దానాలెన్నో. మానవ విలువలు, సంబంధాలకు ఎంతో విలువ నిచ్చేవారు. 1986–90ల మధ్య ఆంధ్రజ్యోతి, స్వాతి వారపత్రికలలో ఉషశ్రీ పాఠకుల ధర్మసందేహాలకు సమాధానాలు కార్యక్రమం నిర్వహించారు. వీరకాకాని అంతిమ యాత్ర, భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభించిన రాజమండ్రి – కొవ్వూరు మధ్య గోదావరి నదిపై నిర్మించిన రోడ్ – కమ్ రైలు వంతెన ప్రారంభోత్సవం, భద్రాద్రి రామయ్య కల్యాణం, కృష్ణా పుష్కరాల సందర్భంగా తొలి ప్రత్యక్ష వ్యాఖ్యానం లాల్ బహదూర్ శాస్త్రి హైదరాబాద్ పర్యటన సందర్భంగా చేసిన ప్రత్యక్ష వ్యాఖ్యానం, తదితరాలు ఆయన వాగ్ధాటి, సమయస్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమయోచిత సందర్భానుసార పద ప్రయోగ ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. రాజాజీ ప్రసంగాలను అనువదించారు.

# సహ్యాద్రి ఒడిలో సజీవ చిత్రపటం

తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలోని సహ్యాద్రి పర్వత పంక్తుల మధ్య సాగే కుంటాల జలపాతం ప్రకృతి వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. నేరడిగొండ మండలంలోని కుంటాల గ్రామ సమీపంలో గోదావరి ఉపనది కడెం నది పై ఏర్పడిన ఈ జలపాతం రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైనదిగా గుర్తింపు పొందింది. జిల్లా కేంద్రం ఆదిలాబాద్ నుండి సుమారు అరవై కిలోమీటర్ల దూరంలో, జాతీయ రహదారి 44కు సమీపంలో ఉండటంతో పర్యాటకులకు చేరుకోవడం సులభమే. సుమారు 45 మీటర్ల ఎత్తు నుంచి జలపాతంలా కురిసే నీటి ప్రవాహం ఘోషిస్తూ కిందకు జారిపడే దృశ్యం అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ ప్రాంతానికి శకుంతల, దుష్యంతుల పురాణ కథతోనూ అనుబంధం ఉంది. స్థానికుల విశ్వాసం ప్రకారం శకుంతల ఈ జలపాతం వద్ద తరచుగా స్నానం చేసేదని చెబుతారు. ఈ కారణంగా కుంటాల జలపాతం ఆధ్యాత్మికతతో కూడిన ప్రాధాన్యం కూడా సంతరించుకుంది. జలపాతం సమీపంలోని రాతిగుహల్లో ప్రతిష్ఠితమైన శివలింగాలు ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా జరిగే సోమన్న జాతరకు కేంద్రంగా నిలుస్తాయి. వేలాది మంది భక్తులు ఆ లింగాలను దర్శించుకుని పూజలు చేసి జాతరలో పాల్గొంటారు. కుంటాల పరిసరాలలో మూడు జలగుండాలు ఉండగా, వాటిలో ప్రముఖమైనది సోమన్న గుండం. అడవులతో నిండిన ఈ ప్రాంతం ప్రకృతి వైవిధ్యానికి నిలయం. టేకు చెట్లు అధికంగా ఉండే ఈ అటవీ ప్రదేశంలో అనేక జంతువులు, పక్షులు విస్తారంగా కనిపిస్తాయి. వర్షాకాలం రాగానే ఈ ప్రాంతం సజీవ చిత్రపటంలా మారుతుంది. జూలై నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో కడెం నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహించి జలపాతం మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఈ సమయంలో ఒకేరోజులో పదివేల నుండి పదిహేను వేల వరకు సందర్శకులు రావడం సాధారణం. పర్యాటక శాఖ అంచనాల ప్రకారం వర్షాకాలంలో లక్ష మందికి పైగా పర్యాటకులు ఈ జలపాతం సోయగాన్ని ఆస్వాదించేందుకు వస్తారు. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, మహారాష్ట్రలోని నాందేడ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి కూడా విస్తారంగా సందర్శకులు తరలివస్తారు. టీఎస్ఆర్టీసీ వారాంతపు ప్రత్యేక బస్సు సర్వీసులు ఈ రద్దీకి సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. అయితే ఈ స్థలంలో పర్యాటక సౌకర్యాలు తక్కువగా ఉండటం పెద్ద సమస్యగా మారింది. పార్కింగ్ స్థలాలు, మరుగుదొడ్లు, త్రాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలు సరిపోక సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్లుగా స్థానిక ప్రజలు అభివృద్ధి కోసం విన్నవించినా ప్రతిపాదనలు పత్రాలపై మాత్రమే నిలిచిపోతున్నాయి. ఇదే సమయంలో భద్రతా పరమైన లోపాలు కూడా తీవ్ర సమస్యగా మారాయి. ఇప్పటివరకు జలపాతం వద్ద జారి పడటం, ఈతకు ప్రయత్నించడం వంటి కారణాలతో కనీసం ముప్పై అయిదు ప్రాణనష్టాలు సంభవించినట్లు అధికార గణాంకాలు

# పార్థివ దేహానికి పూలమాల

**బిజెపి రాష్ట్ర నాయకులు విద్యా సంస్థల అధినేత ధారాసింగ్**

**మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిజెపి రాష్ట్ర నాయకులు ధారాసింగ్**

**చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య**

**బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఉగ్ర నరసింహ**



**అగ్నిధారన్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండలంలోని పెద్ద దగడ గ్రామానికి చెందిన పోతుగంటి స్వాములు కొన్ని రోజుల క్రితం నుండి ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటూ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఈ విషయాన్ని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ధార సింగ్ కి సమాచారం ఇవ్వడంతో విద్యాసంస్థల అధినేత బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ధారాసింగ్ హుటా హుటిన పెద్ద దగడ గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ, అంత్యక్రియల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి పూలమాల అర్పించి నివాళులర్పించిన ధార సింగ్, బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, సీనియర్ నాయకులు గోపాల్ నాయుడు, మేకల చెన్నయ్య, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ, మండల సీనియర్ నాయకులు ఉగ్ర నరసింహ జింకల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ధార సింగ్ చేసిన సహాయాన్ని అభినందించారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రధానం

**63 మంది ఉపాధ్యాయులకు సన్మానం.**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల కార్యక్రమం శనివారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు."సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఒక మహోన్నత గ్రంథం లాంటిది. నిరుపేద కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయుడిగా మొదలైన ఆయన ప్రయాణం చివరకు దేశ ప్రథమ పౌరుడి స్థాయికి చేరుకోవడం ప్రతి ఉపాధ్యాయుడికి స్ఫూర్తి కావాలి. విద్యార్థులకు మనసుపెట్టి బోధించండి, వనపర్తిని విద్యాపరంగా ఉన్నతస్థాయికి తీసుకెళ్లండి" అని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయుల పదోన్నతులు, కొత్త నియామకాలపై కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ "ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది. ఉపాధ్యాయులను దేవునితో సమానంగా భావిస్తారు. విద్యార్థులకు భట్టి విద్య కాకుండా లాజిక్ నేర్పండి. సృజనాత్మకత, నైతిక విలువలతో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దండి" అని ఉపాధ్యాయులను కోరారు. ఇటీవల రెండు జిల్లాలు రాష్ట్రంలో విద్యాపరంగా అత్యుత్తమంగా గుర్తించబడ్డాయని, అందులో వనపర్తి లేకపోవడం బాధ కలిగించిందని తెలిపారు. రానున్న రోజుల్లో వనపర్తిని చదువులో కూడా ఉత్తమ జిల్లాగా మార్చాలని సూచించారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ "ఉపాధ్యాయులు విద్యార్థులలో జ్ఞానతపస్సు రగిలించాలి. శాస్త్రవేత్తల జీవిత కథలు చెప్పి వారికి స్ఫూర్తి నింపాలి. పోలీసులు, ఉపాధ్యాయులు, యంత్రాంగం కలిసికట్టుగా కృషి చేస్తే విద్యార్థుల భవిష్యత్తు మరింత ప్రకాశవంతమవుతుంది. పోలీస్ శాఖ తరఫున విద్యార్థులకు టైక్వాండో, మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన బోనాల పండుగ వేషధారణలతో చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 63 మందిని ప్రశంసాపత్రం, శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డీఈఓ మహమ్మద్ గని, ఏసీజీ గణేష్, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

**మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుంది**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం**



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** "మరో 20 సంవత్సరాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుంది. ప్రతి కార్యకర్త ఓ సోషల్ మీడియా వారియర్‌గా మారి పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు ప్రజలకు చేరవేయాలి. వనపర్తిని టాప్-10లో నిలబెట్టడం మన అందరి బాధ్యత" అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.

**పాత-కొత్త తేడా లేదు జై కాంగ్రెస్ నినాదమే**

శనివారం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.

"పార్టీ బలోపేతం కోసం పాత, కొత్త అనే తేడా లేకుండా అందరూ ఒకే నినాదం జై కాంగ్రెస్ అంటూ ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. వనపర్తి అభివృద్ధి దిశగా కొత్త ప్రాజెక్టులు, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందబోతోంది. స్పోర్ట్స్ స్కూల్, టర్ఫ్ హాకీ మైదానం, స్విమ్మింగ్ పూల్, జిమ్నేసియం పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ హాం ప్రాజెక్ట్ ద్వారా రహదారుల బలోపేతం త్వరలో అమలులోకి రానున్నాయి" అని వివరించారు.

**1759 కోట్ల అభివృద్ధి 20 నెలల్లోనే**

"రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో వనపర్తి నియోజకవర్గంలో రూ.1759 కోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. గత పదేళ్ల పాలనలో జీవోలకే పరిమితమై నిధులు మంజూరు చేయలేదు. కానీ మేము అభివృద్ధి పనులతోనే ముందుకు వెళ్తున్నాం" అని అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం"రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి. వనపర్తి అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తాను. నేను ఇచ్చిన మాట తప్పే ప్రసక్తే లేదు" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, పీసీసీ సభ్యులు శంకర ప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**అగ్నిధారన్యూస్ చిన్నంబాయి** వనపర్తి జిల్లా చిన్నంబాయి మండల కేంద్రంలోని చిన్న మార్ గ్రామంలో ఎక్సైజ్ శాఖ. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లు 11 మంది.లబ్ధిదారుల ఎంపికపై గ్రామ ప్రజలతో పేదలని ఎంపిక చేశారా లేదా అని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకుని లబ్ధిదారుల ఇండ్ల దగ్గరికి వెళ్లి భూమి పూజ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు చాలా శుభసూచిక అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు నిరుపేదలకు సంక్షేమం వారి అభివృద్ధి కొరకు పనిచేస్తుందని అందులో భాగంగానే నిజమైన నిరుపేదల లబ్ధిదారులకు ఇందిర మైండ్ లను మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో. ఎమ్మార్వో పంచాయతీరాజ్ సెక్రెటరీ. కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ పెబ్బేటి రామచంద్రారెడ్డి. మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్. మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్ . చిన్నంబావి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్. తేజ రెడ్డి. వడ్డేమాన్ బిచ్చన్న. తిరుమల్ రెడ్డి షాల్మియా. అల్విర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ షోరూమ్ ప్రారంభం

**షోరూం ఏర్పాటు సంతోషం వ్యక్తం చేసిన రైతులు.**

**కార్యక్రమంలో పాల్గొన్నమాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ.**



**అగ్నిధారన్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండల కేంద్రంలో న్యూ హల్యాండ్ షోరూంను మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రైతులకు అందుబాటులో ట్రాక్టర్ షోరూమ్ మన చిన్నంబావిలో ఏర్పాటు చేయడం రైతులకు మంచిది.అన్నారు. ఇక్కడ ట్రాక్టర్ షోరూమ్ ఏర్పాటు చేసినందుకు రైతులకు దూరం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ హా లాండ్ షోరూం ఆఫీసర్ దినేష్.డేగ శేఖర్ వెంకటేష్ నాయుడు చింటూ రెడ్డి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా

**కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తిలో పట్టణానికి చెందిన బాలయ్య తన కొడుకు బీరయ్య చేతిలో హత్యకు గురి కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రభుత్వ హాస్పిటల్ కు చేరుకొని మృత దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పాముకాటు గురై చికిత్స పొందుతున్న యువకులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, ఈ సమాజంలో ఇలాంటి సంఘటనలు ఘోరాలు ఎక్కువ జరుగుతున్నాయి అని దయచేసి కుటుంబ సభ్యులు ఎలాంటి సమస్యలు ఉన్న సామ రస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బావండ్ల మధు, మార్కెట్ మాజీ చైర్మన్ బాలయ్య, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మనోహర్ రెడ్డి, బండారి శ్రీనివాస్, భగత్ సింగ్, కిషోర్ ,వరుణ్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆర్ ఎం పి డాక్టర్ నూతన మండల అధ్యక్షుడి కి సన్మానం

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన తుమ్మ రమేష్ ఆర్.ఎం.పి మరియు పి.ఎం.పి డాక్టర్ల సంఘం మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ ,సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ లలిత జతయ్య, లక్ష్మణ్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్, బి ఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, శ్రీరాములు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మంత్రి విస్తృత పర్యటన





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ.

**అగ్నిధారన్యూస్ చిన్నంబావి** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో చిన్న మార్ గ్రామంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లు 11 మంది లబ్ధిదారుల ఎంపికపై గ్రామ ప్రజలతో పేదలని ఎంపిక చేశారా లేదా అని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకుని లబ్ధిదారుల ఇండ్ల దగ్గరికి వెళ్లి భూమి పూజ చేశారు. ముఖ్యమంత్రి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు చాలా శుభసూచిక అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు నిరుపేదలకు సంక్షేమం వారి అభివృద్ధి కొరకు పనిచేస్తుందని అందులో భాగంగానే నిజమైన నిరుపేదల లబ్ధిదారులకు ఇందిర మైండ్ లను మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు. మండల కేంద్రంలోని పెద్దదగడ గ్రామంలో పోతుగంటి స్వాములు కొన్ని రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు అతని కుటుంబాన్ని పమర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో ఎమ్మార్వో. పంచాయతీరాజ్ సెక్రెటరీ. కాంగ్రెస్ మాజీ కమిటీ చైర్మన్ పెబ్బేటి రామచంద్రారెడ్డి. మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్. మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్. చిన్నంబాయి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్. తేజ రెడ్డి.వడ్డేమాన్ బిచ్చన్న. తిరుమల్ రెడ్డి షాల్మియా.అల్బీర్. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ యాదవ్ కు నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు.

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** జనగామకు చెందిన గుండబోయిన శంకర్ చిన్న కుమారుడు లక్ష్మణ్ యాదవ్ 3వ వర్ధంతి సందర్భంగా శనివారం రోజున సిపిఐ నాయకులు హాజరైలక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . నివాళులు అర్పించిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి కన్నెబోయిన కనకరాజు, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, రేణికుంట్ల ప్రీతం, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఆసాల నవీన్, అంబెద్కర్ సంఘం నాయకులు జనగామ రాజలింగం, ప్రజా కళాకారుడు జనగామ రాజనర్స్ తదితరులు ఉన్నారు.

## ఉన్నత విద్యకు సహకరిస్తా

**బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కూడుదుల రాజేందర్ రెండు సంవత్సరాల క్రితం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా తల్లి కూడా తీవ్ర అనారోగ్యంతో పది రోజుల క్రితం మరణించారు. విద్యార్థిని రవళి తల్లిదండ్రులను కోల్పోయి అనాధ అయ్యింది. శనివారం రమ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి కుడుదుల రవళి ని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి ని రవళిని తల్లిదండ్రులు కోల్పోవడం చాలా బాధాకర మని తల్లితండ్రులు లేని లోటు ఎవరు తీర్చలేరని సానుభూతి వ్యక్తం చేశారు. అనాధగా మారిన విద్యార్థిని రవళికి భవిష్యత్తులో ఉన్నత విద్య కోసం ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివేందుకు అయ్యే ఖర్చులు మొత్తం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలసాని క్రాంతి లెనిన్, ముదిరాజ్ కుల అధ్యక్షులు కలవేన రాజయ్య, కలవేన మల్లేష్, కలవేన ఓదెలు, రాజయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భవన కార్మికుల సంక్షేమ నిధులు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకూడదు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండలం లోని తోటపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మిక గ్రామ కమిటీ సమావేశం కల్వకుర్తి పట్టణంలోని సి ఐ టి యూ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులు పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పాలని చూస్తున్నదని అది జరుగుతే కార్మికులకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఇన్సూరెన్స్ డబ్బులు 10 లక్షల పెంచాలని సహజ మరణానికి ఐదు లక్షల ఇవ్వాలని అదేవిధంగా పెళ్లిళ్లు కాన్పులకు ఇచ్చే కానుకలు లక్ష రూపాయలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులు ప్రమాదవశాత్తు కిందపడి కాళ్లు చేతులు విరిగిపోతే డబ్బులు రావడం లేదని చనిపోతేనే కాకుండా ప్రమాదవశాత్తు దెబ్బలు తగిలి పనులు చేయలేని స్థితిలో ఉన్న కార్మికులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సంక్షేమ బోర్డు నిధులనుండి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కల్వకుర్తి కమిటీ ఉపాధ్యక్షుడు రాజు మరియు తోటపల్లి గ్రామ అధ్యక్షులు శేఖర్ కార్యదర్శి బంగారి సభ్యులు రాజు బాలస్వామి భాస్కర్ రుక్మాంగ కృష్ణయ్య తిరుపతి బాలస్వామి దశరథం శంకర్ పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తుని నిర్ణయించేది ఉపాధ్యాయులే

**కళాశాల కరస్పాండెంట్ మేకల రాజేందర్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఎం జూనియర్ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ సదానందం గౌడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ మేకల రాజేందర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మేకల రాజేందర్ మాట్లాడుతూ భారతీయ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి గొప్ప గౌరవం కలదు. అని గురు శిష్యుల బంధం మహోన్నతమైనది. సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్ నుంచి వైస్ చాన్సులర్ గా ,దేశభక్తినిగా రష్యా దేశానికి రాయబారిగా సమర్ధవంతంగా విధులు నిర్వహించడం జరిగింది అని కరస్పాండెంట్ మేకల రాజేందర్ అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సదానందం గౌడు మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా ,ఏమీ ఆశించకుండా తనను మించిన వారు తన శిష్యులు కావాలని మనసారా దీవించే విశాల హృదయం గరువుదని తాను కరిగిపోతూ కొట్లాదిమంది హృదయాల్లో జ్ఞానజ్యోతులు వెలిగించే త్యాగమూర్తులే అధ్యాపకులని, విద్యార్థులు దేశ భవిష్యత్తుకు నవ సమాజ నిర్మాణ కర్తలని విద్యా విజ్ఞానం చదువు, సంస్కారం, క్రమశిక్షణ,దేశభక్తిని విద్యార్థుల్లో కల్గించి వాళ్ళ సర్వతో ముఖాభిద్దికి జీవితాన్ని అంకితం చేసేవారే గురువులని సదానందం గౌడు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల అధ్యాపకులను శాలువా మెమొంటోల తో ఘనంగా విద్యార్థులు సన్మానించారు. కళాశాల అధ్యాపకులు నవీన్ కుమార్ యాదయ్య,ప్రభాకర్ గౌడ్, మొగులయ్య, శ్రీశైలం గౌడు, రామకృష్ణ శ్రీనివాస్ బాలరాజ్ ఉమేష్ ,,హుస్సేన్ భాగ్యలక్ష్మి, షబానా బేగం శరత్ కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయునికి సన్మానం




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ చిల్కం బాలస్వామి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి డా.యోగితా రాణా చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మహాత్మ జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ఉప్పల్ (బాలుర) లో, పనిచేస్తున్న డా" చిల్కం బాలస్వామి పిజిటి తెలుగు, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన శుభ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. డా" చిల్కం బాలస్వామి తెలంగాణ రాష్ట్ర గురుకులాల్లో 18 సంవత్సరాల బోధనానుభవం గల ఉత్తమ ఉపాధ్యాయులు, నిరంతర అధ్యయనంతో ఆణిముత్యాలాంటి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత వారికి దక్కుతుంది. ఆయనకు కుటుంబ సభ్యులు నిరుపేద కుటుంబంలో చిల్కం చంద్రయ్య, పార్వతమ్మ దంపతులకు తలకొండపల్లి మండలం మాదాయపల్లి గ్రామంలో జన్మించారు. పదవ తరగతి పూర్తికాగానే తెలంగాణ సారస్వత పరిషత్తులో ఇంటర్, డిగ్రీ, పీజీ, టిపిటి, ఏకంగా 8 సంవత్సరాలు విద్యను అభ్యసించి డా, సినారె చేతుల మీదుగా సర్వప్రథముడుగా, డిగ్రీ,పీజీలో పురస్కారాలు పొంది, 2006 – 2025 వరకు బిసి గురుకులాలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై పాటుపడ్డారు. వారి విశిష్ట సేవలను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం వారిని సన్మానించడం ద్వారా, గ్రామానికి, మండలానికే వన్నె తెచ్చారని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, మరియు గ్రామ ప్రజలు ఆనందాన్ని శనివారం వ్యక్తం చేశారు.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని తిమ్మినోని పల్లి గ్రామానికి చెందిన గాడుసు జంగయ్య అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండి కోట రాజు ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. స్థానిక బి ఆర్ఎస్ పార్టీ నాయకులు గండికోట రాజు 2000 రూపాయలు మొత్తం 5000 రూపాయలు మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ మాతృమూర్తి కటికల శ్యామలమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి నరసింహ,మాజీ సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, బుచ్చి బాబు,మాజీ సర్పంచ్ లలిత జోత్తయ్య, లక్ష్మణ్ నాయక్ ,మోహన్ రెడ్డి, వెంకటయ్య, రమేష్, సంపత్ ,రాజు, మల్లేష్, యాదయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందజేయాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఎం జిల్లా నాయకులు పరుశురాములు అధ్యక్షతన కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగినది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువైన కారణంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని అప్పుడే ఎర్ర గుమ్మడి తెగులు వచ్చి రైతులకు తీవ్ర నష్టం కలిగించిందని వరి నాట్లు పూర్తి అయి యూరియా కోసం రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు ఒక్క బస్తా రెండు బస్తాలు వేరే ఫర్టిలైజర్ కు లింకు పెట్టి ఇస్తున్నారని ప్రభుత్వం పట్టించుకోని రైతులకు కావలసినంత యూరియా సరఫరా చేయాలన్నారు అనేక ప్రాంతాలలో రైతులు అన్నం నీళ్లు బందు చేసి రోజంతా లైన్లో నిలబడి సొమ్మసిల్లి పడిపోతున్న సంఘటనలు రోజు పేపర్లలో చూస్తున్నామని రైతులకు సరిపడినంత యూరియా ఇవ్వాలి అన్నారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు మండల నాయకులు చెన్నయ్య లక్పతి నాయక్ పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించకుంటే కట్టిన చర్యలు

**రికార్డులను పరిశీలించిన వైద్యా అధికారి రవి కుమార్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని డిప్యూటీ డి ఎంఎచ్ఓ కార్యాలయనీ జిల్ల వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవి కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి పరిధిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు.

## తండ్రిని చంపిన తనయుడు



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణానికి చెందిన బాలయ్యను కుమారుడు బీరయ్య కర్రతో తలపై కొట్టి హత్య చేశాడు. తండ్రి డెడ్ బాడీని వంగూరు మండలం డిండి చింతపల్లి దుందుభి వాగులో పడేసిన కుమారుడు. కల్వకుర్తి లో వ్యవసాయ పొలంలో తండ్రిని కన్న కొడుకు కొట్టి చంపిన సంఘటన కలకలం రేపింది .కల్వకుర్తికి చెందిన బాలయ్య తన వ్యవసాయ పొలంలో ఉండగా అతని కుమారుడు బీరయ్య గురువారం రోజున కట్టేతో తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం కారు డిక్కీలో వేసుకుని వంగూరు మండలం డిండి చింతపల్లి దుందుభి నదిలో తండ్రి శవాన్ని వేశాడు, బీరయ్యని పోలీసులు అదుపులో తీసుకుని విచారించగా తండ్రిని హత్య చేసి దుందుభి నదిలో వేసినట్లు ఒప్పుకున్నాడు, బాలయ్య డెడ్ బాడీ కొరకు కల్వకుర్తి పోలీసులు సహాయంతో ఉప్పునుంతల మండలం కొరటికల్ గ్రామంలో గ్రామ సమీపంలో దుందుభి నది నుండి బాలయ్య డెడ్ బాడీని బయటికి తీశారు. తల లేకుండా మొండంతో కూడిన మృతదేహం దొరికింది. బాలయ్య తల కోసం పోలీసులు దుందుభి నదిలో గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. బీరయ్య కూతురు మూడు నెలల క్రితం ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో తన కూతురు చనిపోవడం కారణం తండ్రి బాలయ్యనే అని కోపంతో తండ్రిని వ్యవసాయ పొలంలో హతమార్చినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్లే గోదావరి లో యువకుడు గల్లంతు

**సరైన భద్రతాపరమైన చర్యలు చేపట్టనందునే ఈ ఘటన.**

**సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు ఆరోపణ.**




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం గోదావరిఖని లో గణనాథుల నిమజ్జనం గోదావరి నది వద్ద జరుగుతున్న నేపథ్యంలో శనివారం ఉదయం రామగుండం కు చెందిన రాజు అనే యువకుడు గల్లంతు కావడం జరిగిందని, ఇది పూర్తిగా అధికారులు, నిమజ్జన కార్యక్రమం యొక్క నిర్వహకుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని, ప్రభుత్వం విచారణ జరిపి ఈ సంఘటన కు చెందిన బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని, రాజు కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు డిమాండ్ చేశారు. శనివారం ఆయన గోదావరి నది వద్ద ఉన్న రాజు కుటుంబ సభ్యులతో వివరాలు తెలుసుకొని అనంతరం ఆయన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్ తో కలిసి మాట్లాడుతూ గోదావరి నది వద్ద ఉన్న నిర్వాహకులు గణేష్ నిమజ్జనం చేసే క్రమంలో రాజు అనే యువకుడి ని ఎందుకు రానిచ్చారని ఆయన అధికారులను ప్రశ్నించారు. నది లో విగ్రహం నిమజ్జనం చేసే సమయంలో రాజు అనే యువకుడి ని రానివ్వకుండా నిలిపి వేసి, నిర్వహకులే విగ్రహం నిమజ్జనం చేస్తే ఈ సంఘటన జరుగకుండా ఉండేదని, కాని నది వద్ద ఉన్న నిర్వాహకుల అవగాహన రాహిత్యం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని ఆయన ఆరోపించారు. నిమజ్జనం చేసే స్థలం నుండి కింది భాగంలో ఉండాల్సిన గజ ఈతగాళ్లు పై భాగంలో ఉండడం వల్ల నది ప్రవాహం లో ఆ యువకుడు గల్లంతు కావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కనీసం వెంటనే గోదావరి లో ఉన్న బోట్లను సిద్ధం చేయాల్సి ఉండగా, డీజిల్ లేక పోవడం వల్ల బోట్లను పంపలేదని అక్కడ ఉన్న వారు తెలిపారని ఆయన అన్నారు. గల్లంతు ఐన యువకుడు రాజు ఒక వేళ ప్రాణాలతో బయట పడాలని కోరుకుంటున్నామని, కానీ విగత జీవిగా వస్తె మాత్రం ప్రభుత్వం అతని కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా గోదావరి నది వద్ద రాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్ళపెల్లి మల్లయ్య, నాయకులు కలవల జగన్నాథం తదితరులు ఉన్నారు.

# ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా ఎలాన్ మస్క్?



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కొన్నేళ్లలో మరో ఘనత సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల సంస్థ టెస్లా అనుకున్న లక్ష్యాలకు చేరుకుంటే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద సంస్థ సీఈవోగా ఆయనకు భారీ మొత్తం సమకూరనుంది. దీంతో ఆయన సంపద భారీగా పెరగనుంది. దీంతో ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితాలో ఎలాన్ మస్క్ ఇప్పటికే తొలి స్థానంలో ఉన్నారు. ఎలోన్ మస్క్ కు టెస్లా భారీ ఆఫర్ ఇచ్చింది. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, అమెరికన్ కంపెనీ టెస్లా తదుపరి జజూా గా కొనసాగడానికి, కంపెనీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి ఎలోన్ మస్క్ కు ఇచ్చిన జీతం ఆఫర్ విలువ 1 ట్రిలియన్ డాలర్లు (సుమారు రూ.83,00,000 కోట్లు) అని చెబుతారు. ఇప్పటివరకు చరిత్రలో ఇదే అతిపెద్ద జజూా జీతం ప్యాకేజీ అవుతుందట. ఈ ఆఫర్ 10 సంవత్సరాలకు అందించింది. కానీ ఈ భారీ మొత్తాన్ని మస్క్‌కు ఒకేసారి ఇవ్వరు. దీని కోసం అతను టెస్లా అనేక రంగాలలో గొప్ప విజయాన్ని సాధించేలా చేయాలి. ముఖ్యంగా కంపెనీ కొత్త "రోబోటాక్సీ" వ్యాపారాన్ని వేగంగా విస్తరించాలి. కంపెనీ మార్కెట్ విలువను నేటి దాదాపు 1 ట్రిలియన్ డాలర్ల నుండి కనీసం 8.5 ట్రిలియన్ డాలర్లకు పెంచాలి. ఈ ప్రణాళిక ప్రకారం, మస్క్ అన్ని లక్ష్యాలను సాధిస్తే అతను మిలియన్ల కొద్దీ టెస్లా షేర్లను పొందుతాడు. దీని వలన కంపెనీలో అతని వాటా 25% కి పెరుగుతుంది. భవిష్యత్తులో కంపెనీ దిశపై బలమైన నియంత్రణను కొనసాగించగలగడానికి టెస్లాలో తనకు అలాంటి వాటా కావాలని ఎలోన్ మస్క్ ఇప్పటికే బహిరంగంగా ప్రకటించాడు. ఈ జీతం ఆఫర్‌ను అతని 2018 ప్యాకేజీతో పోల్చి చూస్తే అది దాదాపు $50 బిలియన్లు (సుమారు 4 లక్షల కోట్లు). దీనిని ఇటీవల కోర్టు తిరస్కరించింది. కానీ టెస్లా బోర్డు ఇప్పుడు మస్క్‌ను కొత్త, మరింత ప్రభావవంతమైన మార్గాల్లో కంపెనీకి అనుబంధంగా ఉంచడానికి ప్రయత్నిస్తోంది. ప్రత్యేకత ఏమిటంటే ఈ ప్రతిపాదనలో మస్క్ కంపెనీ భవిష్యత్ జజూా ని ప్లాన్ చేయడంలో చురుకైన పాత్ర పోషించాల్సిన షరతు కూడా ఉంది. ఈ ప్యాకేజీలో చివరి భాగాన్ని పొందడానికి అంటే మస్క్ డబ్బు సంపాదించడానికి మాత్రమే కాకుండా కంపెనీ తదుపరి తరాన్ని సిద్ధం చేయడానికి కూడా దోహదపడాలి.

# బెంజ్‌కు, హవాయి చెప్పులకు ఒకే పన్ను కుదరదు



ఇటీవల ప్రకటించిన కొత్త జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి జాతీయ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో 'ఒకే దేశం-ఒకే రేటు' అంశంపై మాట్లాడుతూ.. భారత ఆర్థికవ్యవస్థ వైద్యమైనదని, అందరికీ ఒకే పన్ను రేటు అసాధ్యమని స్పష్టం చేశారు. సామాన్యులపై పన్నుల భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతో జీఎస్టీ వ్యవస్థలో తాజా సవరణలు తెచ్చినట్టు చెప్పారు. వన్ నేషన్-వన్ ట్యాక్స్ మంచి ఆలోచన అయినప్పటికీ, ఆచరణలో వీలుపడదు. దేశంలోని పౌరులందరూ ఒకే స్థాయిలో అభివృద్ధి కానప్పుడు ఒకే పన్ను విధానం అమలు చేయడం అన్యాయం అవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులపై ఒకటే పన్ను విధించడం సాధ్యమేనా? మనదేశ వైవిధ్యానికి అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులు కట్టగలవు, మిగిలిన రంగాలకు అధిక పన్నులు భారంగా మారుతాయి. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలిగితేనే ఒకే పన్ను విధానం సాధ్యపడుతుందని ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు. అయితే, నిర్మలా సీతారామన్ ఈ ఆలోచనను పూర్తిగా తోసిపుచ్చలేదు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి సమంగా మారితే, అందరి ఆదాయాలు పెరిగినప్పుడు ఏకరీతి జీఎస్టీ రేటు ఆచరణలోకి రావొచ్చని అన్నారు. బహుశా మనదేశం పూర్తిగా అభివృద్ధి చెందినప్పుడు, అది సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలను నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు. గతంలో జీఎస్టీ వ్యవస్థను గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని హేళన చేశారు. వారే ఇప్పుడు పన్ను సంస్కరణల క్రెడిట్ కోరుకుంటున్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల రాష్ట్రాలకే కాదు కేంద్రానికి కూడా కొంత ఆదాయ నష్టం ఉంటుంది. తమ ప్రభుత్వం పౌరుల అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆ తర్వాతే ఆదాయమని అన్నారు. ఈ క్రమంలో జీఎస్టీ 3.0 సంస్కరణలు కూడా ఉంటాయని నిర్మలా సీతారామన్ సంకేతమిచ్చారు. 2017లో జీఎస్టీ 1.0 దేశవ్యాప్తంగా ఒకే దేశం-ఒకే పన్ను నినాదంతో వచ్చింది, తాజాగా జీఎస్టీ 2.0 పన్ను రేట్లను సరళతరం చేసే లక్ష్యంతో తెచ్చాం. భవిష్యత్తులో జీఎస్టీ 3.0 కూడా ఉండొచ్చని అన్నారు. జీఎస్టీ 3.0లో జీఎస్టీ 2.0లో సాధించిన సరళమైన పన్ను నిర్వహణను కొనసాగిస్తూనే, దాన్ని మరింత మెరుగుపరిచేలా చేస్తామని తెలిపారు. మరో మాటలో చెప్పాలంటే.. జీఎస్టీ 3.0 స్థిరమైన, న్యాయబద్ధమైన, మరింత సులభమైన పన్ను వ్యవస్థ ఉండేలా చూస్తామన్నారు. గందరగోళం లేకుండా, చిన్న వ్యాపారులపై భారం పడకుండా పన్నులను సరళంగా ఉంచడమే దీని లక్ష్యమని స్పష్టం చేశారు.

## మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనుల పై సమీక్ష.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి కలెక్టరేట్, సెప్టెంబర్-06:** వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనుల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...**

వరద ప్రభావిత ప్రాంతాలలో దెబ్బ తిన్న రోడ్లు, అంగన్వాడి భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, త్రాగు నీటి పైప్ లైన్, పి.హెచ్.సి, ప్రభుత్వ పాఠశాలలు, విద్యుత్ తీగలు స్తంభాలు మొదలగు మౌలిక వసతుల మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, ప్రజలకు ఎక్కడ అసౌకర్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో మరమ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, మన జిల్లాకు వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సోమవారం నాటికి వరద ప్రభావిత ప్రాంతాల మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. వరద ప్రాంతాల్లో చేపట్టే పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పాస్ చేయాలని కలెక్టర్ కోశాధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.పి.ఓ వీర బుచ్చయ్య, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, డీఈవో మాధవి, జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి వాణి శ్రీ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మరో పోరాటం తప్పదు

**ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ శనివారం పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా టి పి సి సి నాయకులు పెర్క శ్యామ్ తో కలిసి, పెద్దపల్లి జిల్లాలోని వివిధ వర్గాల ప్రతినిధులతో తన స్వగృహం వైట్ హౌస్ లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ, వికలాంగుల పెన్షన్ పెంపు కోసం మరోసారి కఠినమైన పోరాటం చేపట్టాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు. అదేవిధంగా, సామాజిక అసమానతల నిర్మూలన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. "ప్రజల సమస్యలు పరిష్కారం పొందే వరకు పోరాటం ఆగదు అన్నారు. వికలాంగుల హక్కులు, సామాజిక సమానత్వం సాధనకు కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. ఈ సమావేశంలో పలు ఎమ్మార్పీఎస్ నాయకులు, విహెచ్ పీఎస్ నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.

**ఏఐటియుసి కృషి మేరకు యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది.**

**కార్మికులకు అందుబాటులో రానున్న సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ సేవలు.**

**గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ వెల్లడి.**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు , రిటైర్డ్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించేందుకు గుర్తింపు సంఘం ఏఐటియుసి చేసిన కృషి మేరకు హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు కు యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కొత్తగూడెం లోని శేషగిరి భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి ఆస్పత్రుల నుండి అత్యవసర మరియు మెరుగైన వైద్య సేవల కొరకు కార్మికులను వారి కుటుంబ సభ్యులను హైదరాబాద్ లోని ఇతర కార్పొరేట్ హాస్పిటల్స్ కు పంపిస్తున్న క్రమంలో అక్కడి ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందక, వెళ్లిన పేషెంట్ల నుండి అదనంగా ఆస్పత్రుల యాజమాన్యాలు వివిధ చార్జీల రూపంలో డబ్బులు గుంజుతున్నారని , కార్మికుల జీతాల నుండి మెడికల్ ఖర్చుల కింద కోత విధించడంతో కార్మికులు వారి ఎదుర్కొంటున్న ఇబ్బందులను యూనియన్ దృష్టికి తీసుకరాగ, గుర్తింపు సంఘం ఏఐటియుసి స్పందించి యాజమాన్యం తో హైద్రాబాద్ లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ లో కార్మికులకు ఏటా 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసినా కార్మికులకు ఇబ్బందులు తప్పడం లేదని అందుకుగాను సింగరేణి చే ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని హైద్రాబాద్ లో నిర్వహించాలని చర్చల్లో డిమాండ్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అందుకు యాజమాన్యం స్పందించి ఒక కమిటీని వేసి చర్యలు చేపట్టిందని, అందులో భాగంగానే యాజమాన్యం హైద్రాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నెలకొల్పడానికి అక్కడి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల సంస్థల నుండి ఆసుపత్రుల నిర్వహణపై వారి ఆసక్తిని తెలియచేయాలని కోరుతూ, ఈ నెల నాలుగున వివరాలకై నోటిఫికేషన్ జారీ చేసిందని ఆయన తెలిపారు. సూపర్ స్పెషాలిటీ సంస్థలు అందించిన వివరాల మేరకు ఒక ఆసుపత్రిని సెలెక్ట్ చేసి వారితో లీజు ఒప్పందం గాని, కొనుగోలు గాని చేయాలని యాజమాన్యం సంకల్పించిందని ఆయన అన్నారు. దీనివల్ల సింగరేణి కార్మికులకు వారి కుటుంబాలకు, రిటైర్డ్ కార్మికులకు అసంఘటిత కార్మికులకు త్వరలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఏఐటియుసి పోరాటం వల్లనే హైదరాబాద్ లో యాజమాన్యం సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేస్తుందని, అందుకు స్పందించి నోటిఫికేషన్ జారీ చేసిన యాజమాన్యం కు కార్మికుల పక్షాన గుర్తింపు సంఘం ఏఐటియుసి అభినందనలు తెలుపుతుందని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, నాయకులు రమణమూర్తి, వీరాస్వామి, రాజేశ్వరరావు, బండారి మల్లయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో యాపిల్ రికార్డు స్థాయి అమ్మకాలు

దేశంలో టెక్ దిగ్గజం యాపిల్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 9 బిలియన్ డాలర్ల(రూ. 79.44 వేల కోట్ల)కు చేరుకున్నాయి. మొత్తం అమ్మకాల్లో కంపెనీ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐఫోన్ ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి. దీని తర్వాత మ్యాక్‌బుక్ కంప్యూటర్‌లకు కూడా డిమాండ్ భారీగా పెరిగింది. ముఖ్యంగా దేశీయ మార్కెట్లో తన ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కంపెనీ రిటైల్ స్టోర్ల సంఖ్యను వేగంగా పెంచుతోంది. ఇదే సమయంలో స్థానిక ఉత్పత్తిని పెంచడం, విడిభాగాల విషయంలోనూ స్థానికంగా సోర్సింగ్ చేస్తుండటంతో డిమాండ్‌కు తగిన స్థాయిలో మార్కెట్లో ఐఫోన్‌ల లభ్యత అమ్మకాలు గణనీయంగా పెరిగేందుకు దోహదపడ్డాయి. యాపిల్ తయారీకి సంబంధించి భారత్‌కు కీలక కేంద్రంగా ఎంచుకుంటోంది. ప్రస్తుతం ప్రతి ఐదు ఐఫోన్‌లలో ఒకటి భారత్‌లోనే తయారవుతోంది. కంపెనీ చైనాపై ఆధారపడటాన్ని తగ్గించి, మనదేశంలోనే ఐదు ప్లాంట్లలో ఉత్పత్తిని విస్తరించింది.

# తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్‌గా
# ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి




**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**నవంబర్ నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి**

**ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం :** ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్‌ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. మంత్రి, అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్‌ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం విచారణలో తొలి అడుగు
# హైదరాబాద్‌కు సిబిఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్!



**హైదరాబాద్ :** కాళేశ్వరం అవినీతి అంశంపై మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ మేరకు సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ హైదరాబాద్ కు వచ్చారు.కోఠీలోని సీబీఐ బ్రాంచ్ ఆఫీసులో అధికారులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికపై విచారణ నేపథ్యంలో ఆయన ఆకస్మికంగా హైదరాబాద్‌కు ప్రధాన్యతను సంతరించుకుంది. కాగా, కాళేశ్వరంపై కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిన విషయం విదితమే. ఎన్డి ఎస్‌ఏ, రిపోర్ట్ ఆధారంగా జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన కాళేశ్వరం నివేదికపై సీబీఐ ఎంక్వైరీ చేయాలని విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం కార్పొరేషన్, అంతరాష్ట్ర అంశాలపై విచారించాలని ప్రతిపాదన లు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయంపై విచారించాలని లేఖలో ప్రస్తావించారు. అదేవిధంగా కాళేశ్వరంలో భారీగా అవకతవకలు జరిగాయని, ప్రాజెక్టుల డిజైన్, క్వాలిటీ, లోపాల వల్లే నిర్మాణ వైఫల్యమని ఎన్ డి ఎస్‌ఏ, రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ప్రజాప్రతినిధుతో పాటు ప్రాజెక్టులలో భాగస్వాములైన కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రైవేట్ కంపెనీలపై విచారణ జరపాలని సీబీఐకి రాసిన లేఖలో తెలంగాణ సర్కార్ కోరింది.

### ఎవరీ ప్రవీణ్ సూద్

ప్రవీణ్ సూద్ కర్ణాటక కేడర్‌కు చెందిన 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈయన కర్ణాటక డైరెక్టర్ జనరల్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్. . ప్రవీణ్ సూద్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సిబిఐ, కు కొత్త డైరెక్టర్‌గా నియమితులై 25 మే 2023న బాధ్యతలు స్వీకరించారు. మరో రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు. సుబోధ్ జైస్వాల్ తర్వాత దేశంలో అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ సూద్ కావడం విశేషం.ఫస్ట్ అటెంప్ట్‌లోనే సివిల్స్ సాధించి..ప్రవీణ్ సూద్ 1964లో హిమాచల్ ప్రదేశ్‌లో జన్మించారు. ఆయన తండ్రి, దివంగత ఓం ప్రకాష్ సూద్ ఢిల్లీలో ఓ ప్రభుత్వ గుమాస్తా పనిచేసేవారు. ఆయన తల్లి దివంగత కమలేష్ సూద్, ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు. ప్రవీణ్ పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఐఐటీ జేఈఈ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. అనంతరం ఐఐటీ ఢిల్లీలో సీటు సంపాదించి అక్కడే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఫస్ట్ అటెంప్ట్‌లోనే ప్రవీణ్ సూద్ యూపీఎస్సీ సివిల్స్, పరీక్షలో ర్యాంక్ సాధించారు. 1989లో మైసూరులో తొలి పోస్టింగ్ పొందారు. అక్కడ ఆయన వినూత్నమైన, నిజాయితీ గల పోలీసు అధికారిగా పేరు పొందాడు.వివిధ హోదాల్లో:ప్రవీణ్ సూద్ 1999లో మారిషస్ ప్రభుత్వానికి పోలీసు సలహాదారుగా మూడేళ్లు అక్కడే విధులు నిర్వర్తించారు. ఆ తరువాత మైసూర్ పోలీస్ కమిషనర్ 2004 నుంచి 2007 వరకు పనిచేశారు. 2008, 2011లో బెంగళూరు కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా, అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కంప్యూటర్ వింగ్‌కు అధిపతిగా ఉన్నారు. అదేవిధంగా 2013 నుండి 2014 వరకు కర్ణాటక రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగారు. అనంతరం కర్ణాటక హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, ఆ రాష్ట్ర డీజీపీగా పనిచేసిన అనుభవం ప్రవీన్ సూద్ సొంతం.

# ఈసారి రికార్డు ధర పలికిన అత్తాపూర్ గణేష్ లడ్డు

.అత్తాపూర్ అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" గణేశ్ లడ్డు ప్రసాదం ఈసారి రికార్డు ధర పలికింది.. లడ్డూని గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు. వేలం పాటలో గత రికార్డ్ ని బీట్ చేస్తూ రూ.12 లక్షల 51000 రూపాయలకు గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది కంటే.. ఈసారి రూ.1 లక్ష 35000 రూపాయలు అదనంగా వేలంలో లడ్డూ ధర పలికింది. అత్తాపూర్ లో లడ్డూ వేలంలో ఇదే రికార్డ్. అత్తాపూర్ లడ్డూ ప్రసాదం వేలం హోరాహోరీగా సాగింది. అత్తాపూర్ గణేశుడితో పాటు పది రోజులు భక్తులతో పూజలను అందుకున్న లడ్డూ రికార్డ్ ధర పలికింది. అత్తాపూర్ అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" కమిటీ గణేష్ సభ్యులు, నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపారు. లడ్డూ ప్రసాదం దక్కించుకునేందుకు చివరి వరకు పోటీ పడ్డారు. నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో లడ్డూ చివరకు రూ.12 లక్షల 51000 రూపాయలకు గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి అత్తాపూర్ లడ్డూ స్వామివారి ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు.. దాదాపు 50 మంది సభ్యులు వేలంపాటలో పాల్గొన్నారు.



## 35 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ



**హైదరాబాద్ :** బాలాపూర్ గణేష్ లడ్డూను రూ. 35 లక్షలకు లింగాల దశరథ్ గౌడ్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి దక్కించుకున్నారు. 2024లో రూ. 30.01 లక్షలకు కొలన్ రామిరెడ్డి సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది ఐదు లక్షలు ఎక్కువగా వేలం నమోదు అయింది. కర్మాన్ ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్ గౌడ్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఈ సారి వేలంతో ఆయనతోపాటు మర్రి రవికిరణ్ రెడ్డి (చంపాపేట్), అర్బన్ గ్రూప్ సామ ప్రణీత్ రెడ్డి (ఎల్బీ నగర్) , కంచర్ల శివారెడ్డి (కర్మాన్‌ఘాట్) , సామ రాంరెడ్డి (దయా, కొత్తగూడెం, కందుకూరు) , పీఎస్‌కే గ్రూప్ (హైదరాబాద్) , జిట్టా పద్మా సురేందర్ రెడ్డి (చంపాపేట్) కూడా వేలంలో పాల్గొన్నారు. అయితే వీరందరూ..35 లక్షలకు రాగానే ఆగిపోయారు. లింగాల దశరథ్ గౌడ్ విజేతగా నిలిచారు. ఇతర చోట్ల లడ్డూలు దక్కించుకున్న వారు తర్వాత ఏడాది.. వినాయక చవితి నాటికి చెల్లిస్తారు. కానీ బాలాపూర్ లడ్డూ దక్కించుకున్నవారు అప్పటికప్పుడు డబ్బులు చెల్లించాలి. దశరథ్ గౌడ్ బాలాపూర్ ఉత్సవ కమిటీ అప్పటికప్పుడు డబ్బులు చెల్లించారు. గణేష్ లడ్డూ వేలం 1994లో మొదలైంది. అప్పటి నుంచి ఇది హైదరాబాద్‌లోని గణేష్ ఉత్సవాల్లో అత్యంత ఆసక్తికరమైన సంప్రదాయంగా మారింది. తొలి వేలంలో లడ్డూ కేవలం రూ. 450కి వేలం వేయగా అది అంతకంతకూ పెరుగుతూ వచ్చింది. ఈ ఏడాది రూ.35 లక్షలకు చేరింది. ఈ లడ్డూ సంపద, శ్రేయస్సు, వ్యాపార విజయాన్ని తెచ్చిపెడుతుందని భక్తులు, వ్యాపారవేత్తలు నమ్ముతారు. ఈ నమ్మకం కారణంగా వేలంలో పోటీ ఏటా పెరుగుతోంది.వేలం ముగిసిన వెంటనే .. బాలాపూర్ గణేష్ విగ్రహాన్ని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు శోభాయాత్ర ప్రారంభించారు. బాలాపూర్ లడ్డూ వేలం కేవలం ఆర్థిక లావాదేవీ మాత్రమే కాదు, ఇది సామాజిక, రాజకీయ ప్రాముఖ్యతను కూడా కలిగి ఉంది. వేలంలో పాల్గొనే బిడ్డర్లు తమ సామాజిక హోదాను, వ్యాపార శక్తిని చాటుకునే అవకాశంగా దీనిని భావిస్తారు. ఈ సంప్రదాయం హైదరాబాద్‌లో గణేష్ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గతంలో బాలాపూర్ లడ్డూనే అధిక ధరకు పాడుకునేవారు. తర్వాత వివిధ ప్రాంతాల్లో లడ్డూ వేలం అనేది ఓ సంప్రదాయంగా మారింది. దాదాపుగా అన్ని గణేష్ మండపాల్లో ఇప్పుడు లడ్డూ వేలం వేస్తున్నారు. కొన్ని ధనవంతులు ఉండే కమ్యూనిటీల్లో లడ్డూ వేలం సరికొత్త రికార్డులుసృష్టిస్తోంది. రిచ్ మండ్ విల్లాస్ లో లడ్డూను ఓ వ్యాపారి రెండు కోట్లకుపైగా మొత్తానికి దక్కించుకున్నారు. అలాగే మైహోం భూజా అపార్టుమెంట్ కాంప్లెక్స్ లో రూ. 51 లక్షలకు దక్కించుకున్నారు. ఈ ట్రెండ్ అన్ని చోట్లా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గణేష్ లడ్డూలు తమకు సిరి సంపదలు తెస్తాయని భక్తులు గట్టి నమ్మకంతో ఉన్నారు.

## నిమజ్జనోత్సవాలు భేష్...

**జిల్లా కలెక్టర్, కమిషనర్లకు అభినందనలు**

**శానిటేషన్ సిబ్బంది నుండి కరెంట్ సిబ్బంది వరకు అంతా బాగా పనిచేశారు**

**ప్రసాదాల వితరణ సంస్థల సేవలు అభినందనీయం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ :** గణేశ్ నిమజ్జన ఉత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేరుపేరునా క్రుతజ&ఝతలు తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాల నిర్వహణకు పాటుపడిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సహా పోలీస్, మున్సిపల్, శానిటేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్ సహా అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందువులంతా ఒకే వేదికపై వచ్చి ధార్మిక వాతావరణంలో నిమజ్జనోత్సవాలను జరుపుకోడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వచ్ఛందంగా కౌంటర్లు ఓపెన్ చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రసాదాల వితరణ, మంచి నీళ్ల కౌంటర్లను ఏర్పాటు చేసి సేవ చేసిన వివిధ సంస్థలు, వ్యాపారులు, సంఘాలు, ధార్మిక సంస్థలకు అభినందనలు తెలియజేశారు. హిందూ ఐక్యతకు, ప్రశాంత వాతావరణంలో హిందువులంతా ఏకమై పండుగల ఉత్సవాల నిర్వహించడంలో కరీంనగర్ స్పూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు.

## పేదలపై భారం పడకుండా
## జీఎస్టీని తగ్గించిన ప్రధాని నరేంద్రమోదీ

**-మంథనిలో మోడీ చిత్రపటానికి బిజెపి నాయకుల పాలాభిషేకం**



**మంథని :** పేదలపై భారం పడకుండా నరేంద్రమోదీ జీఎస్టీని తగ్గించారని దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు లాభం చేకూరుతుందని మంథని బిజెపి నాయకులు అన్నారు.శనివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంథని పట్టణ బిజెపి నాయకులు మంథని నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సంయుక్త నిర్ణయం మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మన దేశ పేద ప్రజల నిత్యవసర వస్తువులపై 28 శాతం నుంచి జీరో పర్సెంట్ వరకు వస్తువులపై జిఎస్టి తగ్గించి చరిత్రలో నిలిచారన్నారు. దేశ ప్రజలు సురక్షితంగా సుభిక్షంగా ఉండాలంటే బిజెపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. పేద ప్రజలపై జిఎస్టి సుంకాన్ని తగ్గించిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మంథని నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.పేద ప్రజలపై వివిధ టాక్స్ ల పేరుతో ప్రజలను పట్టి పీడిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంలోని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేదలకు మరింత చౌకగా నిత్యవసర వస్తువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మంథని పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, నాంపల్లి రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, రేపాక శంకర్, ఎడ్ల సాగర్, బూడిద తిరుపతి, గుడ్ల గురువేష్, నారమల్ల కృష్ణ, వేల్పుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com